
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
ఆదివారం 11 జనవరి 2026 పేజీలు 8







## మంత్రి అనగానికి పుట్టినరోజు శుభాకాంక్షలు

రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. వేలాదిగా కార్యకర్తలు, అభిమానులు, ప్రజల ఆశీర్వచనాల నడుమ అట్టహాసంగా జరిగాయి. కూటమి నేతలు, అధికారులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా జన్మదిన వేడుకల్లో పాల్గొని మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంఎస్‌రాజులు శుభాకాంక్షలు తెలిపారు.

### ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఛైర్మన్ శుభాకాంక్షలు

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఛైర్మన్ పైనం ఏడుకొండలరెడ్డి మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## సిగరెట్లపై ఎక్సైజ్ పన్ను భారీగా పెంపుపై సీఎంకు వినతి

సూర్యప్రతినిధి, ఒంగోలు

మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సీఎం నారా చంద్రబాబు నాయుడును రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ప్రకాశం జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు పాటు పెదబాబులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిగరెట్లపై ఎక్సైజ్ పన్ను భారీగా పెంచడంతో పొగాకు డిమాండ్ తగ్గి ధరలు పడిపోయే ప్రమాదం ఉందని తెలియజేస్తూ వినతిపత్రం అందజేశారు.









## మలినేని లక్ష్మయ్య కళాశాలలో సంక్రాంతి సంబరాలు

**వినాయక విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి స్వామి, ఎమ్మెల్యే ఉగ్ర**

**అలరించిన విద్యార్థిని, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు**

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: సింగరాయకొండ మలినేని లక్ష్మయ్య కళాశాలలో వినాయక విగ్రహ ఆవిష్కరణ, సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్ర రావులు పాల్గొన్నారు. విద్యార్థిని, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# ఉత్సాహంగా పివిఆర్ శతాబ్ది ఉత్సవాలు

**ముఖ్యఅతిథులుగా హాజరైన ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల**

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: స్థానిక పివిఆర్ మున్సిపల్ హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలు పివిఆర్ బాలుర పాఠశాల ప్రాంగణంలో శతాబ్ది ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. శని, ఆదివారాలలో జరిగే ఈ వేడులకలను శనివారం ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావులు ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ పివిఆర్ స్కూల్ శతాబ్ది ఉత్సావాలు నిర్వహణ అభినందనీయమన్నారు. ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ఘనత పివిఆర్‌కు దక్కుతుందన్నారు. పివిఆర్‌లో చదివిన విద్యార్థులు సమాజంలో నేడు అనేక రంగాలలో రాణిస్తుండటం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, నగర మేయర్ గంగాడ సుజాత,డిప్యూటి మేయర్ వేమూరి



బుజ్జి, శతాబ్ది ఉత్సవ కమిటి నిర్వాహకులు ఆరిగ ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు. దాదాపు 2 వేల మందికి పైగా పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఈసందర్భంగా

మిగతా 8లో

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**పాసు పుస్తకాల పంపిణీలో కలెక్టర్ పి.రాజాబాబు**

పొదిలి, మేజర్‌న్యూస్: రైతుల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. శనివారం ఆయన పొదిలి మండలం దొండ్లేరు గ్రామంలో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ పొలాలను సమగ్ర సర్వే చేసి కచ్చితమైన హద్దులతో పాసు పుస్తకాలను ప్రభుత్వం ముద్రించిందని పేర్కొన్నారు. వీటిని రైతులకు పంపిణీ చేసే ప్రక్రియను ఆదివారం నాటికి ముగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పాసు పుస్తకంలో ముద్రించిన వివిధ అంశాలను రైతులకు స్వయంగా





కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. హక్కుదారుని పేరు, భూమి స్వభావం, విస్తీర్ణం, దాన్ని తెలిపేలా మ్యాపును పొందుపరిచిన తీరును, క్యూఆర్ కోడ్ ద్వారా వీటిని తెలుసుకునే విధానాన్ని వివరించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ ఎం.వి.కృష్ణారెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## వైసిపి పార్టీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శిగా బొర్రా



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర వైఎస్ఆర్ పార్టీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శిగా రేపల్లె మండలంలోని ప్రముఖ న్యాయవాది పార్టీ సీనియర్ నాయకులు బొర్రా శ్రీనివాసరావును పార్టీ రాష్ట్ర కమిటీ ఎంపిక చేసింది ఈ సందర్భంగా బొర్రా మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ కోసం నిరంతరం కష్టపడతానని ఆయన తెలిపారు ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు మెరుగు నాగార్జున నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గణేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.



## సంక్రాంతి కప్ టోర్నమెంట్ ప్రారంభం

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని ఎన్ఎస్పీ కార్యాలయ ఆవరణలో బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి కప్ టోర్నమెంట్ శనివారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్పి ఈ ఈ సతీష్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలు ప్రారంభించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయిలో రెండు రోజులపాటు జరిగే ఈ పోటీలకు వివిధ ప్రాంతాల నుండి 8 జట్లు హాజరైనట్టు నిర్వాహకులు కిరణ్ కుమార్ తెలిపారు.



## దగ్గుబాడులో పాసుపుస్తకాల పంపిణీ


కారంచేడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దగ్గుబాడు గ్రామంలో శనివారం పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం రెవిన్యూ అధికారులు నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ లవన్న తహసిల్దార్ నాగరాజు స్థానిక నాయకులతో కలిసి రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. గతంలో ఉన్న సాంకేతిక సమస్యలను అధిగమించడానికి ప్రభుత్వం రాజముద్రలతో కూడిన పాస్ పుస్తకాలను నిర్దిష్టమైన పూర్తి సమాచారంతో అందిస్తుందని అన్నారు. భూముల రీసర్వే పూర్తయిన గ్రామాలలో గ్రామసభ నిర్వహించి రాజముద్ర తో కూడిన పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వోలు సర్వేయర్లు రెవెన్యూ సిబ్బంది స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.





## ప్రకృతి వ్యవసాయంపై మక్కువ చూపాలి: అక్తర్ హుస్సేన్

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రకృతి వ్యవసాయం పట్ల ప్రతి ఒక్కరూ మక్కువ చూపి ఆరోగ్యవంతమైన జీవనాన్ని సాగించాలని బాపట్ల జిల్లా మేనేజర్ సయ్యద్ అక్తర్ హుస్సేన్ అన్నారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామంలో ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన సదస్సు,గ్రామసభ ను శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమమునకు బాపట్ల జిల్లా మేనేజర్ అక్తర్ హుస్సేన్ హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగుమందులు వాడటం వలన భూసారం క్షీణించి అనేక రకములైన వ్యాధులు సంభవిస్తున్నాయన్నారు.అందరూ రసాయన ఎరువులు వాడటం మాని సేంద్రియ ఎరువులు వాడుకోవాలన్నారు.దీనివలన భూసారం పెరిగి భూములు సారవంతమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బి.వి.శ్రీనివాసరావు ఎన్ ఎఫ్ ఏ,మండల నోడల్ పర్సన్ డి.ఝాన్సీ రాణి,ఎఫ్ఎమ్టిఎస్ జి సురేష్,బాలాజీ, పాండురంగారావు మరియు ఐ సి ఆర్ పి ఎస్ లు,రైతులు పాల్గొన్నారు.

# కోపరేటివ్ అర్బన్ బ్యాంకు శాఖను ప్రారంభించిన మంత్రి అనగాని





రేపల్లె, మేజర్‌న్యూస్: ది గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ సేవలను నియోజకవర్గంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగానే సత్తి ప్రసాద్ సూచించారు శనివారం పట్టణంలో ఏర్పాటు చేస్తున్న 22 బ్రాంచ్ ను మంత్రి ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి అనగానే మాట్లాడుతూ గత 76 సంవత్సరాలుగా ప్రజానీకానికి సేవలు అందిస్తున్న ఏకైక బ్యాంక్ అర్బన్ బ్యాంక్ అని ఈ బ్యాంకు ద్వారా ప్రజలు లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ది గుంటూరు కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్ బోనబోయిన శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ మర్రెడ్డి బసివి రెడ్డి, డైరెక్టర్లు కాకాని రామారావు, భూసిరెడ్డి మల్లేశ్వర రెడ్డి, తట్టుకోల కేశవయ్య, ఈరేశం నరేంద్ర బాబు,బందా రవీంద్ర నాథ్,రాయవరపు అనురాధ,రాచమంటి భాస్కరరావు, అధిన రాజ సాయికృష్ణ, షేక్ సైదా, సిఈఓ ఎన్ సంజీవరావు, బ్రాంచ్ మేనేజర్ కె దొర స్వామి తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.2 కోట్లతో త్రిపురాంతకేశ్వరస్వామి రహదారి నిర్మాణం





త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఎర్రగొండపాలెం అసెంబ్లీ నియోజక వర్గం టిడిపి ఇంచార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు తర్వాత త్రిపురాంతకం నుండి శ్రీమద్ బాలా త్రిపుర సుందరి దేవి పార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి ఆలయాలకు వెళ్లే రహదారిని రెండు కోట్ల రూపాయలతో నూతనంగా తారు రోడ్డు నిర్మాణం చేపట్టారు. త్రిపురాంతకం నుండి ఎర్రగొండపాలెం వెళ్లేందుకు ఉన్న సింగల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మంజూరు చేసినప్పటికీ నిర్మాణం చేపట్టినందున ఈ రహదారిలో నిత్యం తిరిగే ప్రభుత్వ వాహనాలు విధిగా నడుపుతున్నారు. ప్రైవేటు వాహనాలు మోటార్ సైకిల్‌పై వెళ్లేవాళ్లు చాలా ఇబ్బందులు గురవుతున్నారు. ఈ తరుణంలో మహాశివరాత్రి తిరుణాల మహోత్సవానికి ముందే తెలుగుదేశం ప్రభుత్వం ద్వారా నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు చెరువుతో ఈ రహదారిని రెండు కోట్ల రూపాయలతో పటిష్టంగా నిర్మాణం చేపట్టారు. ఈ విషయమై ఆర్ అండ్ బి అధికారి షబ్బీర్ మాట్లాడుతూ త్రిపురాంతకం నుండి దేవాలయాల వరకు ఈ రెండు కోట్ల రూపాయల తో తారు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. అక్కడినుండి ఎర్రగొండపాలెం వరకు తారు రోడ్డు నిర్మాణము అక్కడక్కడ సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అందుకు అవసరమైన నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని కూడా పటిష్టంగా నిర్మాణం చేపట్టి రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా నిర్మాణం చేపడుతున్నామని ఏఐ షబ్బీర్ అన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్‌లో సెయింట్ ఆన్స్ విజయం



వేటపాలెం, మేజర్‌న్యూస్ : భీమ వరం యస్.ఆర్.కె.ఆర్. ఇంజినీరింగ్ కాలేజీలో జైత్రా2026 వేడుకల సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల విద్యార్థుల పురుషుల, మహిళల జట్లు విన్నర్స్‌గా నిలిచాయి. పురుషుల విభాగంలో 20 జట్లతో జరిగిన పోటీల్లో ఫైనల్‌లో స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కాలేజ్, నర్సపూర్ జట్టును ఓడించి విజయం సాధించారు. మహిళల విభాగంలో 16 జట్ల మధ్య జరిగిన పోటీల్లో శ్రీ విష్ణు ఇంజినీరింగ్ కాలేజ్ జట్టుపై గెలుపొందారు. విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. ఈ విజయంపై కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ యస్. లక్ష్మణరావు, ప్రిన్సిపాల్ డా. కె. జగదీష్‌బాబు అభినందనలు తెలిపారు.

## మంత్రి అనగానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జడ్పిటిసి నర్రా





నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పుట్టినరోజు వేడుకలు శనివారం జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో, ఘనంగా జరుపుకున్నారు. నర్రా సుబ్బయ్య యువసేన నాయకులు శుక్రవారం తెల్లవారుజామునే టపాసులు పేల్చి కేకును కత్తిరించి పంపిణీ చేశారు. శనివారం నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో సుబ్బయ్య దంపతులు కేకు లు కత్తిరించి అనగానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి టౌన్ పార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాబు, బీసీ సంక్షేమ సంఘం యువజన రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి హనుమం తరావు, బీసీ సంక్షేమ సంఘం యువజన బాపట్ల జిల్లా అధ్యక్షులు పచ్చపట్ల గంగరాజు, నిజాంపట్నం సొసైటీ అధ్యక్షులు నరేష్ యాదవ్, డిసి వైస్ చైర్మన్ నక్కల పౌల్రాజు, ప్రభుత్వ వైద్యశాల డైరెక్టర్ పచ్చపట్ల వెంకట్ బొట్లు, నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు కొనికి వెంకటరావు, నర్రా సునీల్, గాలి రాజు, కీర్తి శ్రీను, వందల సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.




## రావూరిపేటలో అమ్మవారి దేవస్థానానికి రూ.14.69 లక్షల ఆదాయం

వేటపాలెం, మేజర్‌న్యూస్ : వేటపాలెం మండలం రావూరిపేట గ్రామంలో వేంచేసియున్న శ్రీ శ్రీ కనకనాగవరపమ్మ అమ్మవారి దేవస్థానానికి సంబంధించిన తాలూకా బహిరంగ వేలం పాటలను శనివారం నిర్వహించారు. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సీహెచ్. వేణుగోపాల్ పర్యవేక్షణలో జరిగిన ఈ వేలం పాటల ద్వారా మొత్తం రూ.14.69 లక్షల ఆదాయం సమకూరింది. గతంతో పోలిస్తే సుమారు రూ.3.38 లక్షలు అధికంగా వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో పోతిని శ్రీనివాసరావు, చైర్మన్ వలేటి ఆంజనేయులు, ధర్మకర్తలు గుత్తి వీరప్రసాదరావు, యర్రా శివనాగమల్లేశ్వరి, సురేష్, చప్పిడి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.




## హైవెండ్‌లో చిన్నారులకు భోగి పండ్లు

కర్లపాలెం, మేజర్‌న్యూస్ : కర్లపాలెం పురవీధులలో పలు వేషదారణలలో ఉన్న హైవెండ్ విద్యార్థుల ప్రదర్శన చిన్నారులకు ఆయుష్షు ఆరోగ్యాన్ని పెంచేందుకు భోగిపండ్లు పోయటం సంక్రాంతి పర్వదినం తెలుగువారి సాంప్రదాయమని హైవెండ్ హైస్కూల్ డైరెక్టర్ పెదమల్లు చాందిని అన్నా రు. హైవెండ్ హైస్కూల్లో తెలుగుదనం ఉట్టిపడేటట్లు, సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతి బింబించేటట్లు శనివారం హైవెండ్ ప్రాంగణంలో చిన్నారులకు భోగిపండ్లు పోసి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఆశీస్సులు అందజేశారు. సంక్రాంతి శోభ ఉట్టిపడేటట్లు నర్సరీ నుంచి 9వ తరగతి విద్యార్థుల వరకు ఫ్యాన్సీ డ్రస్ పోటీలను నిర్వహించగా విద్యార్థులు పలు వేషదారణలలో వచ్చి ఫ్యాన్సీడ్రస్ షోలో పాల్గొని చూపరులను, తల్లిదండ్రులను అలరించారు. ఫ్యాన్సీ డ్రస్ ధరించిన చిన్నారులు కర్లపాలెం పురవీధులలో షో ప్రదర్శన గావించారు. ఈ కార్యక్రమాలకు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొని ఆశీస్సులు అందజేశారు. డైరెక్టర్లు వెంకటజ్యోతి, చాందిని, సాయిమహేంద్రబాబు, అంజనేయప్రసాద్, చైర్మన్ ఉదయచంద్రరావులు వేడుకల ను ఘనంగా నిర్వహించారు.

## రైలు కిందపడి వ్యక్తి మృతి



బాపట్ల మేజర్ న్యూస్ బాపట్ల రైల్వే స్టేషన్ శివారులో బల మరణం పొందిన ADST( అసిస్టెంట్ డివిజనల్ సిగ్నల్ ఇంజనీరింగ్) దావీదు. (56). శనివారం వేకువ జామున ఒంగోలు నుండి బాపట్ల వచ్చు శబరి ఎక్స్ప్రెస్ కు ఎదురుగా నిలబడి బలమరణానికి పాల్పడినట్లు సమాచారం. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న రైల్వే పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించి విచారణ చేపట్టారు.




## యూటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి బయలుదేరిన సభ్యులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు డివిజన్ పరిధిలోని గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండల శాఖలకు సంబంధించిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యులు శనివారం గుంటూరులో జరుగుతున్న 51వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి 60 మంది ఉపాధ్యాయులు జిల్లా కార్యదర్శి డాక్టర్ మొర్రి పిచ్చయ్య ఆధ్వర్యంలో బయలుదేరారు. ఎక్కువ మంది ఉపాధ్యాయులు హాజరు కావడానికి బాధ్యత వహించిన గిద్దలూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు రామచంద్రారెడ్డి, బాల వెంకటేశ్వర్లు, రాచర్ల మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రఘురాం, రంగారెడ్డి, కొమరోలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, సిపిఎస్ జిల్లా కన్వీనర్ ఆవుల రాజు, కుటుంబ సంక్షమ డైరెక్టర్ వేమయ్య, ఆడిట్ కమిటీ మెంబర్ శ్రీనివాసులు, సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, జయ చంద్రా రెడ్డి, బి.రంగారెడ్డి, జిల్లా కౌన్సిలర్ ఈ.వెంకటేశ్వర్లకు రాష్ట్ర కౌన్సిలర్ రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి పిచ్చయ్యలు ఉద్యమ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శులు, జిల్లా కౌన్సిలర్లు, సభ్యులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

## దశదినకర్మకు హాజరైన ప్రముఖులు




పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొండ మంజులూరు గ్రామంలో బొప్పూడి అంజమ్మ పెద్ద కర్మకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. చీరాల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి , అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ అంజమ్మ దశదినకర్మకు హాజరై అంజమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైఎస్ఆర్సీపీ ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, మండల పార్టీ కన్వీనర్ రావూరి శ్రీనివాసరావు, వైఎస్ఆర్సీపీ నాయకులు జంపాని రవి, జంపని రాజా, పలువురు వైసీపి నాయకులు ఉన్నారు.

## నూతన చట్టాలపై అవగాహన



కొండేపి, మేజర్‌న్యూస్: కొండేపి సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న ఎస్ఐలు సిబ్బందికి శనివారం కొండేపి పోలీస్ స్టేషన్‌లో నూతన చట్టాల మీద అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ సోమశేఖర్ మాట్లాడుతూ రాబోవు సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో ఏ విధంగా గస్తీ నిర్వహించాలో తెలియజేశారు. పేకాట కోడిపందాలు మొదలగు కార్యక్రమాలు జరగకుండ తీసుకోవాల్సిన చర్యలు కొత్త వ్యక్తుల అనుమానితుల మీద నిఘా పెంచడం తదితర విషయాల మీద సిబ్బందికి అవగాహన కల్పించారు.

# రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ



పంగులూరు, మేజర్‌న్యూస్: రీసర్వే జరిగిన గ్రామాల్లో ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలను అందజేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ అన్నారు. మండలంలోని చందలూరులో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ గ్రామాన్ని సందర్శించి, రెవెన్యూ సంబంధిత అంశాలపై గ్రామస్తులతో మాట్లాడారు. అలాగే చందలూరు లో మొత్తం 2542 పాస్ పుస్తకాలు ఉన్నట్టు 801పెండింగ్ ఉన్నట్లు తాసిల్దార్ పి. సింగారావు తెలిపారు. గ్రామంలో రెవెన్యూ సమస్యలు తక్షమే పరిష్కారం చేయాలని తాసిల్దార్ సింగారావు విఆర్ఓ బుల్లయ్య ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సుమంత్, డిటి రాజన్, వీఆర్వో పావని, చింపిరయ్య, ఆర్.ఐ శ్వేత, నాయకులు మురకొండ సుబ్బారావు, పెంద్యాల నారయ్య, పెంట్యాల దశరథ, రామలింగ స్వామి తదితర నాయకులు పాల్గొన్నారు

# 12న నిర్బంధ చట్టానికి వ్యతిరేకంగా ధర్నాలు

### సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్ల జేఏసీ, వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో తెలుగుదేశం నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ నిర్బంధ చట్టాలకు వ్యతిరేకంగా ఈనెల 12వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరిరంగారావు ప్రజా సమస్యలపై పోరాడే శ్రేణులకు పిలుపునిచ్చారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్ల జేఏసీ, వ్యవసాయ కార్మిక సంఘాలు ఆధ్వ ర్యంలో మీడియా సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా చుండూరి రంగారావు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో రైతు సంఘం నాయకులు అప్పలరాజుపై పీడీ యాక్ట్ పెట్టడంతో ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పనితీరు అద్దం పడుతుందన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జజ్జర జయంతిబాబు మాట్లాడుతూ మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టం కొనసాగించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు శ్రీరామ్ శ్రీనివాసులు, సిఐటియు నాయకులు కల్పన, సుబ్బారావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా కోర్టు రోడ్డు విస్తరణ పనులు



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: స్థానిక కోర్టు సెంటర్ రోడ్డు విస్తరణ పనులు శరవేంగా జరుగుతున్నాయి. సివిఎన్ క్లబ్ సెంటర్ నుంచి జయరాం హాలు సెంటర్ వరకు చేపట్టిన ఈ విస్తరణ పనులు ప్రారంభించిన కొద్ది రోజులలోనే చకాచకా జరుగుతుండటం విశేషం. సివిఎన్ సెంటర్ నుంచి కోర్టు సెంటర్ వరకు ప్రస్తుతం కొన్ని చోట్ల 50 అడుగులు, కొన్ని చోట్ల 60 అడుగుల రోడ్డు మాత్రమే ఉంది. రోడ్డు విస్తరణ ద్వారా సుమారు 90 అడుగుల వరకు రోడ్డు అందుబాటులోకి రానుంది. రోడ్డు విస్తరణ కోసం నగరపాలక సంస్థ నుంచి దాదాపు రూ.1కోటికి పైగా నిధులు కేటాయించారు. ప్రస్తుతం ఉన్న రోడ్డుకు ఇరువైపులా విస్తరణ పనులు జరుగుతున్నాయి. మాతా శిశువైద్యశాల, జిల్లా గ్రంధాలయం వైపున పనులు ఈపాటికే పూర్తి కాగా కోర్టుకు ఎదురు వైపున పనులు ఇటీవల ప్రారంభమయ్యాయి. రోడ్డు విస్తరణతోపాటు రోడ్డుకు ఇరువైపులా డ్రెయినేజీ నిర్మాణ పనులు కూడా జరుగుతున్నాయి. ఈ పనులను 26వ డివిజన్ కార్పొరేటర్ తిప్పరమల్లి రవితేజ శనివారం కాంట్రాక్టర్ పాలపర్తి లక్ష్మీనారాయణతో కలిసి పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును పరిశీలించి పనుల పురోగతిపై కాంట్రాక్టర్‌తో చర్చించారు.

# శ్రీ ఆదిత్య జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

పామూరు, మేజర్‌న్యూస్: తెలుగువారి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండుగ సంబరాలను శ్రీ ఆదిత్య జూనియర్ కళాశాల యాజమాన్యం శనివారం నిర్వహించారు. శ్రీ ఆదిత్య, రత్నం, బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. విద్యార్థినీ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేలా ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్, పలు రకాల సంప్రదాయ ఆటల పోటీలు నిర్వహించి సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను వివరించారు. సంప్రదాయానికి పెద్దపీట వేస్తూ తెలుగువారి పిండి వంటలతో ప్రత్యేక భోజన ఏర్పాట్లు ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా విద్యార్థులు పల్లె వాతావరణాన్ని పండుగ ఆనందాన్ని ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.నాగరాజు, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని సంక్రాంతి సంబరాలను విజయవంతం చేశారు.





## అధ్వాన్న రోడ్లను యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలి

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో అధ్వానంగా ఉన్న రహదారులను వెంటనే నిర్మించాలని అద్దంకి వైసీపీ సమన్వయకర్త చింతలపూడి అశోక్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంక్రాంతి నాటికి అన్ని రోడ్లను నిర్మిస్తామని చెప్పిన ప్రభుత్వ పెద్దలు వెంటనే రోడ్ల మరమ్మత్తులను చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మండలంలోని కొమ్మలపాడు నుండి కుందుర్రు వరకు గల నాలుగు కిలోమీటర్ల రహదారి పూర్తిగా అధ్వానంగా తయారైందని సుమారు పది సంవత్సరాలుగా మరమ్మత్తులు చేపట్టిన దాఖలాలు కూడా లేవని నిత్యం ఈ రహదారి నుండి పరిటాల వారి పాలెం మామిళ్లపల్లి కుందూరు గ్రామాల నుండి ప్రజలు నిత్యం పట్టణాలకు వెళ్లాలంటే నరకయాతన అనుభవిస్తున్నారని తక్షణమే రహదారి నిర్మాణం చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల వైసీపీ కన్వీనర్ ఊట్ల నాగేశ్వరరావు దివికోలు సుబ్బారావు గడ్డం సుబ్బారెడ్డి దేవరపల్లి లక్ష్మారెడ్డి గంగుల కొండలు హోటల్ బుజ్జి రాణి రాజ్ పాల్గొన్నారు.

## ఎస్సైను కలిసిన మార్నేని రామకృష్ణ



పామూరు, మేజర్‌న్యూస్: ఇటీవల పామూరు సబ్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనూక్‌ను టిడిపి అయ్యవారిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు మార్నేని రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో శనివారం ఎస్సై అనూక్‌ను శాలువాతో సత్కరించి నూతన బాధ్యతల స్వీకరణకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మార్నేని రామకృష్ణ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు మరింత బలోపేతం కావాలంటే పోలీస్ శాఖతో రాజకీయ పార్టీల సమన్వయం కీలకమని పేర్కొన్నారు. ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసులు పనిచేస్తే టిడిపి పూర్తి సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దండిబోయిన మల్లికార్జున యాదవ్, జింక మధు, పానుగంటి చలపతి పాల్గొన్నారు.

## విద్యాసదస్సులో ఎపిటిఎఫ్ ఉపాధ్యాయులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మికుల సమస్యలపై శనివారం నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడులో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఎపిటీఎఫ్) విద్యాసదస్సుకు మండలంలోని ఎపిటీఎఫ్ అభిమానులు భారీగా తరలివెళ్లి విద్యాసదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన సిఎస్‌పురం నుండి ఎపిటీఎఫ్ ఉపాధ్యాయులు సుమారు ఏడువాహనాల్లో 55 మంది ఉపాధ్యాయులు ఎపిటీఎఫ్ జిల్లాఅధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, మండలశాఖ ప్రధానకార్యదర్శి జె.యస్.ఆనంద్‌బాబు ఆధ్వర్యంలో తరలివెళ్లారు.






## మంత్రి అనగాని పుట్టినరోజు సందర్భంగా బైక్ ర్యాలీ

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మంత్రి అనగాని సత్యప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా రేపల్లె పొలిటికల్ మేనేజర్ పి.కుమార్‌స్వామి ఆధ్వర్యంలో చెరుకుపల్లి నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీతో రేపల్లెకు చేరుకుని మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా చెరువుపల్లి గౌడ్‌పాలెం శ్రీరామ్ గౌడ యూత్ సహకారంతో టిడిపి నాయకులు నాగుల పున్నారావు ఆధ్వర్యంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.










## అందరివాడికి శుభాకాంక్షల వెల్లువ









- అట్టహాసంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ పుట్టినరోజు వేడుకలు
- పోటెత్తిన ప్రజానీకంతో పట్టణంలో పండుగ వాతావరణం

రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేలాదిగా కార్యకర్తలు, అభిమానులు, ప్రజల ఆశీర్వచనాల నడుమ జన్మదిన వేడుకలు జరిగాయి. కూటమి నేతలు, అధికారులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా వేడుకల్లో పాల్గొని మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు గజమాలలతో కేజీల కొద్దీ కేకులతో నియోజకవర్గ నలుమూలల నుంచి బైక్ ర్యాలీలు డీజేలతో సందడి చేసి అభిమానాన్ని చాటుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అనగాని అభిమానులు వేలాదిగా శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి వ్యక్తిగత సహాయకులు యార్లగడ్డ ధర్మతేజ తమ కుటుంబ సభ్యులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మీడియా కోఆర్డినేటర్ వేమూరి అజయ్‌బాబు మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు

### పోటెత్తిన ప్రజానీకం


కిక్కిరిసిన జనం.. ఎటుచూసినా అనగాని అభిమానులతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు, అధికారులు, కార్యకర్తలు పెద్దఎత్తున వచ్చిన అశేష ప్రజానీకంతో పట్టణం జనసంద్రంగా మారింది. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యపసాద్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి ప్రజాజీవితంలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుడతానని అన్నారు. వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తల ఆశలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని చెప్పారు. ఈ మేరకు నియోజకవర్గం నుంచి భారీగా తరలివచ్చిన కూటమి నేతలకు, ప్రజలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కేకును కత్తిరించి స్వీట్లు పంపిణీ చేశారు. శుభాకాంక్షలు చెప్పేందుకు వేలాదిగా తరలివచ్చిన అశేష ప్రజానీకానికి పసందైన వంటకాలతో విందు భోజనాలు ఏర్పాటు చేసి మనసున్న మారాజుగా కీర్తి గడించారు.

### పసందైన విందు ఏర్పాటు

మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికారులు ఎవరూ కూడా ఆహారం తీసుకోకుండా వెళ్ళకూడదని మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ పార్టీ నాయకులతో కలిసి రాత్రనక పగలనక సత్య సాయి స్కూల్లో ఏర్పాటు చేసిన భోజన ఏర్పాట్లు ప్రతి ఒక్కరిని సంతోషపరిచాయి. ఎక్కడ ఇబ్బందుల్లేకుండా మహిళలకు దివ్యాంగులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరూ తృప్తిగా తిని మంత్రి అనగానిని మన స్ఫూర్తిగా నిండు మనసుతో ఆశీర్వదించి వెళ్లారు.








## మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

రేపల్లె, మేజర్‌న్యూస్; రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జన్మదినోత్సవ వేడుకలు శనివారం పట్టణంలో కోలాహలంగా జరిగాయి ప్రభుత్వ కార్యాలయాలనుశీచి ఆర్డిఓ రామలక్ష్మి, తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు, డి.ఎస్.పి ఆవుల శ్రీనివాసరావు, సబ్ రిజిస్టర్ కిషోర్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ డీఈఈ పంతాని రామ్ కమార్, రోడ్లు భవనాల శాఖ డి ఇ ఇ పి రాజేష్, ఎఇ విద్యాసాగర్, ఇరిగేషన్ శాఖ డీఈఈ ధీన దయాల్, దేవదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి దివి అప్పలాచార్యులు, పట్టణ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు మల్లికార్జునరావు సురేష్ బాబు వేమూరు సిఐ ఆంజనేయులు చుండూరు సిఐ ఆనందరావు వివిధ మండలాల తాసిల్దార్లు వివిధ శాఖల అధికారులు మంత్రి అనగానికి జన్మదిన శభాకాంక్షలు తెలిపారు













## మంత్రి అనగానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీఆర్కే

నిజాంపట్నం, మేజర్‌న్యూస్ : మంత్రి సత్యప్రసాద్‌కు బొమ్మిడి రామకృష్ణ జన్మదిన శుభాకాంక్షలు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జన్మదినం సందర్భంగా శనివారం రేపల్లెలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు



తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్, టీడీపీ నాయకులు నాయుడు నరసింహామూర్తి, కన్నా నాగరాజు (సిద్ధాంతి), బోటు అసోసియేషన్ యూనియన్ సభ్యులు బొమ్మిడి తేజ, దండుప్రోలు చెన్నయ్యతో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గీతామందిరంలో ఎంపి మాగుంట ప్రత్యేక పూజలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: పవిత్రమైన ధనుర్మాసంలో తిరుప్పావై ప్రవచనాలను వినడం మోక్షదాయకమని ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఒంగోలు గాంధీ రోడ్డులోని గీతా మందిరంలో గత 26 రోజులుగా నిర్వహిస్తున్న తిరుప్పావై ప్రవచన కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్ట్ ఉపన్యాసకులు పొన్నూరి వెంకట శ్రీనివాసులు చేసిన తిరుప్పావై ప్రవచనాన్ని ఆయన విన్నారు. అనంతరం మందిరంలోని శ్రీ కృష్ణభగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఎంతో పురాతనమైన గీతామందిరంలో ఇంత మంచి కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహించడం ఎంతో విశేషమన్నారు. తన సొంత బాణితో ప్రేక్షకులు మెచ్చే విధంగా ఆధ్యాత్మిక ఉపన్యాసకులను నిర్వహిస్తున్న పొన్నూరు వెంకట శ్రీనివాసులు మరో చాగంటి, మరో గరికిపాటి నరసింహారావులా ఆధ్యాత్మిక రంగంలో ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గీతా మందిరం అధ్యక్షులు తాతా శ్రీనివాసులు, సూపర్ బజార్ మాజీ చైర్మన్ తాత ప్రసాద్, బాపూజీ కాంప్లెక్స్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు చెంచయ్యగుప్త, ఏల్చూరి అనంతలక్ష్మి, చల్లా నాగేశ్వరమ్మ, ఐ.మురళీకృష్ణ, మొవ్వ నాగేశ్వరరావు, ఆకుల శ్రీనివాసరావు, కల్లగుంట కృష్ణయ్య, ఎన్నూరి నాగేశ్వరరావు, యత్తపు కొండారెడ్డి, ఆదిమూలపు సుబ్బారావు, గీతా మందిరం భక్త బృందం కృష్ణ, సురేఖ, రాజేష్ పాల్గొన్నారు.



# రైతుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం: కలెక్టర్

పొదిలి, మేజర్‌న్యూస్: రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని, వారి చెంతకే భూ హక్కు పత్రాలు అందించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి రాజబాబు అన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని పేర్కొన్నారు. శనివారం ఆయన పొదిలి మండలం దొండ్లేరు గ్రామంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ పొలాలను సమగ్రముగా సర్వే చేసి ఖచ్చితమైన హద్దులతో పాస్ పుస్తకాలను ప్రభుత్వం రాజముద్రతో ముద్రించిందన్నారు. వీటిని రైతులకు పంపిణీ చేసే ప్రక్రియను ఆదివారం నాటికి ముగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. పాస్ పుస్తకంలో ముద్రించిన వివిధ అంశాలను రైతులకు స్వయంగా కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. హక్కుదారుని పేరు, భూమి స్వభావము, విస్తీర్ణము, దాన్ని తెలిపేలా మ్యాపును పొందుపరిచిన తీరును, క్యూఆర్ కోడ్ ద్వారా వీటిని తెలుసుకునే విధానాన్ని ఆయన చెప్పారు. వీరి వెంట తహసిల్దార్ ఎం.వి.కృష్ణారెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.




## సుదర్శన యాగంలో ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని యడవల్లి గ్రామంలో శ్రీలక్ష్మి నరసింహ స్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయాల పునఃనిర్మాణ కార్యక్రమంలో భాగంగా శనివారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయం వద్ద నిర్వహించిన సుదర్శన యాగం పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. దేవస్థానం అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని దేవస్థానం కమిటీ వారు పూలమాల వేసి శాలువాతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, దేవస్థానం కమిటీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# శనగ రైతులకు అండగా ఉంటాం

**రైతుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్తా**

**శనగ రైతుల సదస్సులో బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిరుగుపాటి**



ఒంగోలు, మేజర్‌న్యూస్: శనగ రైతులకు అండగా ఉంటామని, రైతుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమార స్వామి హామీ ఇచ్చారు. ఒంగోలులో శనగ రైతుల సదస్సు స్థానిక స్థానిక విష్ణుప్రియ కళ్యాణ మండపంలో జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర కిసాన్‌మోర్చా అధ్యక్షులు చిగురు పాటి కుమారస్వామి పాల్గొని మాట్లాడారు. రైతుల గిట్టుబాటు ధరల కోసం రైతుల ఆవేదనను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి దిగుమతి అయ్యే శనగలపై ఎక్కువ సుంకం విధించే విధంగా ఢిల్లీ వెళ్లి వ్యవసాయ శాఖ మంత్రిని వివరించి రైతులకు మేలు చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. రైతు సోదరులు చాలా మంది చక్కగా మాట్లాడి వారి బాధలను విసదీకరించారు. అలానే ఒంగోలు ఏఎంసీ చైర్మన్ ఆర్ వెంకట్రావు, మద్దిపాడు ఏఎంసీ చైర్మన్ తరపున మన్నెం ప్రసాద్, కనిగిరి ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరావు పాల్గొని రైతుల తరపున మాట్లాడి మద్దతు ధరలకై ముఖ్యమంత్రి దృష్టికి ఒక బృందంగా వెళ్లి తెలియజేస్తామన్నారు. ఈ సభలో బీజేపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు, రాష్ట్ర కిసాన్ మోర్చా కన్వీనర్ సింహాద్రి నాయుడు, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైవి సుబ్బారావు, ప్రకాశం జిల్లా బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు, రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు మెంబర్ పీవీ శివారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు పీవీ కృష్ణారెడ్డిలు పాల్గొని రైతుల పక్షాన ప్రసంగించారు.

## డాక్టర్ స్వర్ణగీతకు ఉత్తమ కార్యకర్త పురస్కారం

**ఎమ్మెల్యే కందుల చేతుల మీదుగా ప్రదానం**



పొదిలి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న ఆంధ్ర రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ స్వర్ణ గీత ఉత్తమ కార్యకర్త పురస్కారాన్ని అందుకున్నారు. మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి చేతుల మీదుగా ఆమెకు ఈ అవార్డును ప్రదానం చేశారు. పార్టీ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో ఆమె చూపిన చొరవను ఎమ్మెల్యే ఈ సందర్భంగా కొనియాడారు. ఈ గుర్తింపు పట్ల ఆమె హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో పార్టీ అభివృద్ధికి మరియు ప్రజా సేవకు మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని డాక్టర్ స్వర్ణ గీతను అభినందించారు.

# 'మాంటిస్సోరీ'లో ముందస్తు సంక్రాంతి సంబరాలు




పొదిలి, మేజర్‌న్యూస్: తెలుగువారి సాంస్కృతిక వైభవానికి ప్రతీక అయిన సంక్రాంతి పండుగ వేడుకలు పట్టణంలోని రథం రోడ్డులో గల మాంటిస్సోరీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో శనివారం మిన్నంటాయి. విద్యార్థులకు మన సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో పాఠశాల యాజమాన్యం ఈ ముందస్తు సంక్రాంతి సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులంతా తెలుగుతనం ఉట్టిపడేలా సాంప్రదాయ దుస్తులు ధరించి అలరించారు. పాఠశాల ఆవరణలో వేసిన భోగి మంటలు, విద్యార్థినులు వేసిన రంగురంగుల ముగ్గులు పండుగ వాతావరణాన్ని తలపించాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారులకు ఆశీర్వచనాలు అందజేస్తూ శాస్త్రోక్తంగా భోగి పండ్లు పోశారు. విద్యార్థినుల మధ్య రంగవల్లుల పోటీలు నిర్వహించి, వారిలోని సృజనాత్మకతను ప్రోత్సహించారు. తెలుగు సంస్కృతిని ప్రతిబింబించేలా విద్యార్థులు చేసిన ప్రదర్శనలు తల్లిదండ్రులను కట్టుపడేలా చేశాయి. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం యు. శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో పిల్లలకు మన పండుగల విశిష్టతను, సాంప్రదాయాలను వివరించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. తమ పిల్లలను ఇలాంటి సాంప్రదాయ వేడుకల్లో చూడటం చాలా సంతోషంగా ఉందని తల్లిదండ్రులు ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు.

# 12న పంగులూరులో రోటరీ డిస్టిక్ గవర్నర్ పర్యటన

పంగులూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం పంగులూరులోని రోటరీక్లబ్‌కు అధికారిక పర్యటన నిమిత్తం రోటరీ డిస్టిక్ గవర్నర్ (3150)ఎస్ వి రాంప్రసాద్ విచ్చేస్తున్నారని రోటరీ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ బత్తుల వీరనారాయణ రావు, రాయిని రామారావు తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటల నుండి రెండు గంటల వరకు పంగులూరులో పర్యటిస్తారని తెలిపారు. పలు రోటరీ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు.

# 'సూర్య' నూతన క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

**సూర్య పత్రిక సేవలను అభినందించిన ఎస్సై సంపత్‌కుమార్**




పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్‌లో నేటి దినపత్రిక సూర్య 2026 క్యాలెండర్-డైరీని ఆవిష్కరించిన ఎస్సై ఎల్.సంపత్‌కుమార్ నేటి దినపత్రిక సూర్య ప్రజలకు అందిస్తున్న సమాచార సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య పత్రిక జర్నలిజం నైతికతను పాటిస్తూ ప్రజలకు నిజ నిర్ధారణ చేసిన వార్తలను చేరుస్తుందని పేర్కొన్నారు. ప్రజా చైతన్య కార్యక్రమాల విషయంలో కూడా సూర్య ముందు ంటుందని ఎస్సై సంపత్ కుమార్ పేర్కొన్నారు. ముఖ్యంగా రోడ్డు భద్రత, చట్టాల అవగాహన, మాదకద్రవ్యాల నియం త్రణ వంటి అంశాలను పత్రిక స్పష్టంగా ప్రజలకు చేరవేసి సమాజానికి సేవచేస్తోందన్నారు. సమాజ సమస్యలకు పరిష్కార మార్గాలు సూచించే నిర్మాణాత్మక జర్నలిజం సూర్య పత్రిక ప్రత్యేకతగా నిలుస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలలో సానుకూల దృక్పథం పెంపొందించడంలో సూర్య పత్రిక పాత్ర విశేషమని ఎస్సై అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య పత్రిక రిపోర్టర్ ఎవై గురవయ్య, మండల రిపోర్టర్లు పాల్గొన్నారు.

# సహస్ర పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సత్తుకుపాడు పంచాయతీ పరిధిలో ఉన్న సహస్ర పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఆ పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ శ్రీ సంధ్య ఆధ్వర్యంలో చేపట్టారు. తొలుత పాఠశాలలో విద్యార్థులను సంప్రదాయ పండుగ విశేషతను గుర్తు చేసుకునే విధంగా భోగి మంటలు, సంక్రాంతి, పొంగళ్ళు గోపూజ ఆటో పోటీలు ముగ్గుల పోటీలు లాంటి పాఠశాల ఆవరణలో ఈ సంక్రాంతి సంబరాలు కనుమ పండుగ మాదిరిగా చేపట్టారు. ఈ పాఠశాలలో కేరింతలు కొడుతూ గడిపిన విధానం విద్యార్థులకు మానసిక ఉల్లాసానికి బాగా ఉపయోగపడుతుందని డైరెక్టర్ సంధ్య తెలిపారు.

## మనభూమి -మన హక్కు పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ

### రాష్ట్ర పొగాకు సమైక్య చైర్మన్ మండవ జయంతిబాబు

మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మన భూమిపై – మన హక్కు కల్పించే ఉద్దేశంతో గ్రామాల్లో రీ సర్వే చేయించి ప్రభుత్వ రాజముద్ర తో కూ టమి ప్రభుత్వం మన హక్కు కలిగిన పట్టాదార్ పాస్సునివారం పుస్తకాలు పంపిణీ చేస్తుందని రాష్ట్ర పొగాకు సమైక్య చైర్మన్ మండవ జయంత్ బాబు అన్నారు. శనివారం దొడ్డవరపాడులో గ్రామంలో పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పుగాకు సమైక్య చైర్మన్ మండవ జయంతి బాబు మాట్లాడుతూ రైతుల భూములు భద్రత కోసం ప్రభుత్వం రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తుందని తెలిపారు. మాజీ సర్పంచ్ గోరంట్ల చిరంజీవి మాట్లాడుతూ జగన్ తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేసిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, తాసిల్దార్ వేమూరి ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో 68 పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం శ్రీనివాసరావు మండవ గోపీనాథ్, ముల్లూరి మురళి, సర్పంచ్ బెజవాడ శ్రీరామ్ మూర్తి, చుండూరి రఘురాం, గోరెంట్ల వెంకట్రావు, ఆర్ఐ రమణయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు పురుగుమందులు అవశేషాలను నివారించాలి

### వెల్లంపల్లి కార్యనిర్వహణ అధికారి కోవి రామకృష్ణ

మద్దిపాడు, మేజర్‌న్యూస్: పొగాకు పంటకు పురుగుమందుల అవశేషాలను నివారించాలని వెల్లంపల్లి పొగాకు వేలంకేంద్రం కార్యనిర్వహణ అధికారి కోవి రామకృష్ణ అన్నారు. శనివారం వెల్లంపల్లి వేలం కేంద్ర పరిధిలో చిలకలూరిపేట క్లస్టర్‌లో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోవి రామకృష్ణ మాట్లాడుతూ పొగాకులో అన్యపదార్థాలు పురుగుమందుల అవశేషాలను నివారించుకోవాలని తెలిపారు. పొగాకు పంట మెలకువలు పాటిస్తే మేలు మేరకం పొగాకు పంట పండించవచ్చు అని తెలిపారు. రైతులు పొగాకు పంటలో శాస్త్రీయంగా పంట పండించాలన్నారు. అంతర పంటగా ఆముదం జనుము పంటలు పండించాలన్నారు. పొగాకు అనుమతులు మేరకే పండించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిసి మేనేజర్ కెవి రత్నం, జిపిఐ మేనేజర్ ఉన్నం శ్రీనివాసరావు పి ఎస్ ఎస్ మేనేజర్ ఆర్ల రామాంజనేయులు ఎస్‌జిఓ శ్రీహర్ష, పొగాకు వేలంకేంద్రం ఫీల్డ్ ఆఫీసర్స్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

## కత్తులపల్లికి సత్కారం



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని యడవల్లి గ్రామంలో శ్రీలక్ష్మి నరసింహ స్వామి, అభయాంజనేయస్వామి దేవాలయాల పునఃనిర్మాణ కార్యక్రమంలో భాగంగా శనివారం సుదర్శన యాగం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవస్థానం అభివృద్ధి కోసం కమిటీకి ఎస్ఎల్ఎన్ హ్యాపీ హోమ్స్ ఎండి కత్తులపల్లి వెంకటేశ్వర రెడ్డి ఒక లక్ష రూపాయలు విరాళం అందజేశారు. పూజ కార్యక్రమాలకు ఆహ్వానించిన దేవస్థానం కమిటీ వారు కత్తులపల్లి వెంకటేశ్వర రెడ్డి ని శాలువాతో సత్కరించి స్వామి వారి చిత్ర పటాన్ని అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, దేవస్థానం కమిటీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



గిద్దలూరు, మేజర్ న్యూస్: పట్టణంలోని స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఐఓ) తరపున, 2026 సంవత్సరానికి సంబంధించిన నూతన క్యాలెండర్లను వివిధ ప్రభుత్వ అధికారులకు అందచేయటం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐఓ ప్రతినిధి బృందం గిద్దలూరులోని ప్రధాన సివిల్ జడ్జి ఓంకార్, అదనపు సివిల్ జడ్జి భరత్‌చంద్ర, కోర్టు సూపరింటెండెంట్ గోవిందరాజులు, గిద్దలూరు పట్టణ సీఐ సురేష్, మండల విద్యాధికారి (ఎంఈఓ) నాగభూషణం, గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ రమణబాబుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐఓ గిద్దలూరు యూనిట్ సభ్యులు, ఫయాజ్, నాయబ్, జాకీర్, సుభాని, మహబూబ్ సుభాని పాల్గొన్నారు.

# వసతి గృహంలో డా. కామేపల్లి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు

### – పదో తరగతి విద్యార్థులకు స్టడీ చైర్స్, ప్యాడ్స్ పంపిణీ చేసిన దంపతులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ :ప్రముఖ వైద్య నిపుణులు వెంకటరమణ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కామేపల్లి చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలు శనివారం ఒంగోలులో ఘనంగా నిర్వహించారు. నగరంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్లో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ చైర్ స్టడీ చైర్ చైర్, ప్యాడ్‌ను అందజేశారు. ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ ఆధ్వర్యంలో స్థానిక సంతపేట సాంఘిక సంక్షేమ హాస్టల్ నిర్వహించడం జరిగింది. డాక్టర్ కామేపల్లి చంద్రశేఖర రావు ప్రతి సంవత్సరం చదువుకునే పేద విద్యార్థులకు సంక్షేమ హాస్టల్లో ప్రభుత్వ పాఠశాల చదివే విద్యార్థులకు చేయూత నందిస్తున్నారని పోయిన సంవత్సరం పాఠశాలలో చదివే విద్యార్థులకు 50 మందికి స్కాలర్షిప్ అందించడం జరిగిందని సామాన్యుడిలాగా పేద విద్యార్థుల మధ్య పుట్టినరోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని డాక్టర్ కామేపల్లి చంద్రశేఖర





రావు తెలిపారు ఆయన సతీమణి డాక్టర్ కామేపల్లి సుబ్రహ్మణ్యేశ్వర మాట్లాడుతూ సారుకు పేద ప్రజల అన్న మక్కువని విద్యార్థులు చదువుకోవాలని ఆలోచన ఎప్పుడూ కూడాపేద విద్యార్థులకు అందుబాటులో ఉంటారని సార్ ఎప్పుడు కూడా హార్డ్ వర్కర్‌గా ఎన్ని ఆపరేషన్లు వచ్చినా ఎంత మంది ప్రాణాలు కాపాడుతారని అన్నారు. చంద్రశేఖరరావు సార్ మాట్లాడుతూ పుట్టినరోజు సామాన్యమైన విద్యార్థుల దగ్గర జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని డాక్టర్ కావాలన్నా ఒక పేద విద్యార్థి ఆకాంక్షన కచ్చితంగా నెరవేరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ సరితా దేవి, విద్యార్థి యువజన జేఏసీ నాయకులు కొమ్ము రాజీవ్, కార్తీక్, సూర్య, కృష్ణ, కరుణాకర్, ఈస్టర్, గణేష్, జోష్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం

### నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే. శ్రీనివాసులురాజు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం నోబెల్ టీచర్ ఫెడరేషన్ ఎప్పుడూ కృషి చేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరాజు తెలిపారు. శనివారం వెంకట రాజుపాలెం హైవే సిటీ వెంచర్ల నోబెల్ టీచర్ అసోసియేషన్ సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు ఆళ్ల రమేష్ బాబు అధ్యక్షుడు వహించారు. ఈ సందర్భంగా నోబుల్ టీచర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధన పనుల నుంచి విముక్తి కల్పించాలని పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. రాష్ట్రంలో ఉపాధ్యాయులుకు పెండింగ్లో ఉన్న బకాయిలను ప్రభుత్వం చెల్లించే వరకు ఉపాధ్యాయులంతా ఐక మత్యంగా పోరాటం చేయాలన్నారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఐక్య పోరాటంతో చర్చించి సమస్యల పరిష్కారం కొరకు నోబెల్ టీచర్స్ అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి హైమారావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు కు రావలసిన ఏరియర్స్‌తోపాటు విశ్రాంత ఉద్యోగులు పెండింగ్ జీతాలను వెంటనే అందించే విధంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఆళ్ల రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి అంశాన్ని చర్చించి పరిష్కార దిశలో పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జె శ్రీనివాస్ రావు ఎన్ వెంకట్రావు ఎం రామలింగయ్య బెజవాడ వెంకట నాగేశ్వరరావు బొర్రా వసంతరావు, హేమలత, ఎలమందరావు, ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు హైవే సిటీ, సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. మహిళలతో ముగ్గుల పోటీలను నిర్వహించారు. హరికథ కాలక్షేపం నిర్వహించారు. టీచర్లు కుటుంబ సభ్యులతో సంబరాలు చేసుకున్నారు.

# అసాంఘిక కార్యకలాపాలను సహించేది లేదు

### మార్కాపురం జిల్లా ఇంచార్జి ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు

సూర్య ప్రతినిధి, మార్కాపురం, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ నేపథ్యంలో సాంప్రదాయ క్రీడలైన కబడ్డీ, ఖోఖోతో పాటు బ్యాడ్మింటన్, వాలీబాల్, ఫుట్‌బాల్, క్రికెట్ వంటి క్రీడలను నిర్వహించుకోవాలని, అలాగే పండగలను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. జిల్లాలోని పట్టణాలు, గ్రామాలు, శివార్లు తదితర ప్రాంతాల్లో కోడి పందాలు, జూదాలు మరియు గుండాట నిర్వహించడం నిషేధమని జిల్లా ఎస్పీ తెలిపారు. అలాగే, ఎవరైనా కోడి పందాలు ఆడినా లేదా వాటిని ప్రోత్సహించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో కోడి పందేలు, జూదాలను కట్టడి చేయడానికి పోలీసు అధికా రులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోడి పందేలు, పేకాట స్థావరాలను ముందుగానే గుర్తించి డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టాలన్నారు. పోలీసు అధికారులు గ్రామ పెద్దలతో సమావేశాలు నిర్వహించి కోడి పందేలు ఇతర జూదాలు జరగకుండా చూడాలన్నారు. గతంలో కోడి పందేలు, జూదాల్లో



పట్టుబడిన వ్యక్తులను బైండోవర్ చేయాలని సూచించారు. అలాగే, కోడి పందాలకు ఉపయోగించే కత్తులను తయారు చేసే వారు, వాటిని సరఫరా చేసే వారు, పందాలు నిర్వహించేందుకు స్థలాలు కేటాయించే వారిని గ్రామస్థాయిలో గుర్తించి, మంచి ప్రవర్తన కొరకు వారిని కూడా బైండోవర్ చేయాలని ఆదేశించారు. పండగ రోజులలో కోడి పందేలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి సంక్రాంతి పండగను జరుపుకోవాలని సూచించారు. చట్ట విరుద్ధమైన కోడి పందాలు, జూద క్రీడలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, సాంప్రదాయ సంక్రాంతి క్రీడా పోటీలు ప్రజల్లో సహృద్భావ వాతావరణాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా కోడి పందెం, జూదం, ఇతర అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112కు లేదా పోలీసు వాట్సాప్ నంబర్ 9121102266కు సమాచారాన్ని అందించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయన్నారు.

## సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు: ఎస్ఐ

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : మండలంలోని గ్రామ ప్రజలకు రెండు తెలుగు రాష్ట్ర ప్రజలు ఎంతో ఘనంగా వేడుకలు నిర్వహించే భోగి సంక్రాంతి పండుగ సందర్భంగా ముందస్తు శుభాకాంక్షలు స్టేషన్ ఎస్ఐ షేక్ రజియా సుల్తానా తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ అధికారుల ఉత్తర్వుల మేరకు మండలంలోని ప్రజలంతా పండుగలను ఆహ్లాదకరమైన వాతావరణంతో జరుపుకోవాలని కోడిపందాలు జూదాలు గుండాటలు లాంటి చట్ట విరుద్ధమైన కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేకాటలు, కోడి పందాలు నిర్వహణకు సహకరించిన వ్యక్తుల పైన సైతం చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. దూరప్రాంతాలు , సెలవులకు సొంత ఊర్లు ప్రయాణించే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించి ట్రాఫిక్




నిబంధన పాటిస్తూ సురక్షితంగా వెళ్లాలని కోరారు. మద్యపానాలు సేవించి వాహనాలు ఇష్టానుసారంగా నడిపితే కేసు నమోదు చేయునట్లు తెలిపారు. విద్వేషపూరితమైన కార్యక్రమాలు, బహిరంగ మద్యపానాలు, గొడవలు లాంటి అసంఘటిక కార్యకర్తలపలకు పాల్పడితే చట్టపరమైన కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకొనట్లు హెచ్చరించారు. మండలంలోని అన్ని ప్రాంతాలలో పూర్తిస్థాయిలో నిఘా ఉన్నట్లు వెల్లడించారు.

# చీరాల టిడిపిలో భారీగా చేరికలు





చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాలలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సమక్షంలో టిడిపి పార్టీలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. చీరాల మండలం గవినివారిపాలెం గ్రామానికి చెందిన ఎలిక బాలకృష్ణ వరదరాజులు ఆధ్వర్యంలో, గవినివారిపాలెం యువతతో పాటు ఇతర గ్రామాల నుండి సుమారు 800 మంది వైసీపీ, ఇతర పార్టీ సభ్యులు టిడిపిలో చేరారు.వీరిని స్వాగతిస్తూ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య టిడిపి పార్టీ కండవలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం టీడీపీ క్యాంప్ ఆఫీస్‌లో ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులైన యువత టిడిపి తీర్థం పుచ్చుకుంటున్నారని, దింతో పెద్ద ఎత్తున ఈ చేరికలు కొనసాగుతున్నాయని, ముఖ్యంగా సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో చీరాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని, ఈ చేరికలు ఈ చేరికలు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు దోహదపడతాయని ఎమ్మెల్యే అన్నారు.పార్టీలో చేరిన వారిని టీడీపీ నాయకులు, స్థానిక కార్యకర్తలు పరిచయం చేసి, సభ్యత్వ ఫారమ్‌లు, పార్టీ కార్యక్రమాల వివరాలు అందజేశారు. యువతకు రాజకీయ ప్రక్రియ, పార్టీ విధానాలు, ప్రజా సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.. ఈ చేరికలతో చీరాల నియోజకవర్గంలో టిడిపి పార్టీకి మరింత బలం చేకూరుతోందని పార్టీ నేతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, ఏఎంసీ చైర్మన్ కౌతారపు జనార్ధన్, టిడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు బత్తుల నాగేంద్రమణి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే మాలకొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మండలం వెలుగు ఆఫీస్‌లో డ్వాక్రా సంఘాల యానిమేటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించిన ఈ వేడుకల్లో వెలుగు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భోగి మంటలు, గంగిరెద్దుల ఆటలు, హరిదాసుల కీర్తనలతో ఆవరణమంతా పల్లెటూరి వాతావరణాన్ని తలపించింది. ముగ్గులు, గాలిపటాల పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగల ప్రాముఖ్యతతో పాటు రైతన్న కృషి, ప్రకృతి పట్ల కృతజ్ఞత భావాన్ని ప్రదర్శనల ద్వారా వివరించారు. కార్యక్రమంలో వెలుగు అధికారులు, వివిధ హోదాల్లో నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి లక్ష్యంగా వెళ్తున్న గొట్టిపాటి లక్ష్మి

కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలో ఇప్పటివరకు ఏ ప్రభుత్వ ప్రతినిధులు చేయని పలు అభివృద్ధి కార్యక్రమాలను దర్శి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మి లలిత సాగర్ దంపతులు చేస చూపిస్తున్నారు.వివరాల్లోకెళ్తే కురిచేడు మండలంలోని వీరాయపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని వినుకొండ రోడ్డు టు వీరయ్యపాలెం గ్రామ ప్రజలు నిత్యం ప్రయాణం చేసే లింక్ రహదారి గుంతల మయంగా ఉండి ప్రయాణించడానికి గ్రామస్తులు ప్రయాణికులు అనేక అవస్థలు పడుతుంటారు. ఇది సుమారు 40 సంవత్సరాల నుండి ఆ గ్రామానికి చేరుకోవాలన్న ఆ గ్రామం నుండి బయటకు ప్రయాణించాలన్న ప్రయాణికులకు ఉన్న ఏకైక మట్టి తో కూడిన గుంతల మయమైన రహదారి. అనేక సందర్భాల్లో ప్రయాణికులు ప్రమాదాలకు గురైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఎన్నో సంవత్సరాలుగా ఆ గ్రామ ప్రజలు తోపాటుగా కురిచేడు మండలంలో ఉన్న ప్రజలు కూడా ఆ రహదారి సమస్య ఎప్పుడు తీరుతుందా అని ఎదురుచూస్తు ఉంటారు. ఇలాంటి జఠిలమైన సమస్యను నోటీసులో పెట్టుకుని గొట్టిపాటి లక్ష్మి లలిత సాగర్ కచ్చితంగా ఆ సమస్యను పరిష్కరించాలని పట్టుబట్టి మరి సిసి రోడ్డు గ్రాంట్ సుమారు 90 లక్షలు నిధులు కేటాయించి అభివృద్ధి చేసే పనిలో ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న కురిచేడు మండల ప్రజలు అలాగే వీరాయపాలెం గ్రామ పంచాయితీ అయిన వెంగాయపాలెం వీరయ్య పాలెం గ్రామ ప్రజలు చాలా చాలా సంతోషంగా ఉన్నారు. ఆమె పని తీరుపై తమ గ్రామం పై శాశ్వత పరిష్కారం కొరకు చూపిన చొరవపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఏదేమైనప్పటికీ 40 సంవత్సరాల నుంచి ఎవరు తీర్చలేని ఈ జఠిలమైన రహదారి సమస్యను తీర్చి పరిపాలన అంటే "దోచుకోవటం - దాచుకోవటం" కాదని ప్రజలకు సేవలు చేసుకునే అమూల్యమైన అవకాశం అని నిరూపించారు.

## హారిజన్ పబ్లిక్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ పరిధిలోని సాయిన గర్‌లో ఉన్న హారిజన్ పబ్లిక్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠ శాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పొగడదండ రవికుమార్ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమానికి చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండుగను విద్యార్థులకు పరిచయం చేయాలనే లక్ష్యంతో ఈ వేడుకలు నిర్వహించారు. చిన్నారులు సంప్రదాయ దుస్తుల్లో సందడి చేస్తూ భోగి మంటలు, గంగిరెద్దుల ఆటలు, హరిదాసుల కీర్తనలతో పాఠశాల ఆవరణాన్ని పల్లెటూరి వాతావరణంగా మలిచారు.భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగల ప్రాముఖ్యతను, రైతన్న కష్టాన్ని, ప్రకృతి పట్ల మనకు ఉండాల్సిన కృతజ్ఞతను వివిధ ప్రదర్శనల ద్వారా వివరించారు. విద్యార్థినులు వేసిన ముగ్గులు, గాలిపటాల పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య గాలిపటాలు ఎగురవేసి విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు. అనంతరం అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి. హరిణి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆకలి బాధ ఉండకూడదనే అన్నదానం: మల్లిఖార్జునరెడ్డి



పామూరు, మేజర్‌న్యూస్: మానవత్వమే నిజమైన మతమని డాక్టర్ పి.మల్లిఖార్జునరెడ్డి నిరూపించారు. పట్టణంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో శనివారం అన్నదానం ఏర్పాటు చేశారు. రవణమ్మ మెమోరియల్ మల్లిఖార్జునరెడ్డి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో, యువ సముద్రం ఫౌండేషన్, నెక్స్ జెన్ రోబోటిక్స్ సహకారంతో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎముకలు, కీళ్ళ వ్యాధుల వైద్యులు డాక్టర్ పి.మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ ఆకలితో ఎవ్వరూ ఉండకూడదని ఒక్క పూట అన్నం తిన్నా అది నాకు దక్కే నిజమైన సంతృప్తి అని తెలిపారు. ప్రతి శనివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు అవసరమైన వారందరికీ భోజనం అందించేలా నిరంతరం పలు ప్రాంతాల్లో కొనసాగిస్తామని చెప్పారు. విజయవంతంగా నిర్వహించినందుకు యువ సముద్రం ఫౌండేషన్ వ్యవస్థాపకులు పి.మాధవ రెడ్డి, డాక్టర్ పి.మల్లిఖార్జునరెడ్డిని అభినందించారు.

## జిల్లా విశిష్టత, దేశభక్తి ఉట్టిపడేలా గణతంత్ర వేడుకలు






సూర్యప్రతినిధి, మార్కాపురం

నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా విశిష్టతను తెలియజేయడంతో పాటు ప్రజల్లో దేశభక్తి పెంపొందించేలా గణతంత్ర దిన వేడుకల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు. ఇందుకు సంబంధించిన శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆయన దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎస్.వి.కె.పి కళాశాల మైదానాన్ని కలెక్టర్ శనివారం పరిశీలించి ఈ వేడుకలు అక్కడ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లాస్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షల మేరకు మార్కాపురం జిల్లాను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. స్థానికంగా ఈ జిల్లాకు సంబంధించిన విశిష్టతలను ప్రజలకు తెలియజేసేలా, అదేవిధంగా వారిలో దేశభక్తి భావం పెంపొందించేలా ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నూతన జిల్లాలో నిర్వహించే మొదటి గణతంత్ర వేడుకలు చరిత్రలో నిలిచిపోయేలా, పండుగ వాతావరణంలో అట్టహాసంగా ఉండాలన్నారు. వీటికి ప్రజా ప్రతినిధులను ఆహ్వానించడం, ప్రోటోకాల్ విషయంలో లోపాలు ఉండకూడదన్నారు. జిల్లా కు తలమానికమైన వెలుగొండ ప్రాజెక్టు, జలజీవన్ మిషన్ కింద తాగునీటి పంపిణీ వ్యవస్థ, అడవుల విశిష్టత, ఉద్యానరంగ ప్రాధాన్యతతో పాటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు, ఆర్టీజీఎస్, వాట్సప్ గవర్నెన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, లీన్ యాప్, రెవెన్యూ క్లినిక్లకు సంబంధించిన స్టాల్స్, శకటాలను ఏర్పాటు చేయాలని అధికారులకు నిర్దేశం చేశారు.

## అసాంఘిక చర్యలు పాల్పడితే చర్యలు: ఎస్ఐ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: రాబోవు సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరైనా కోడి పందేలు, పేకాట ఆటలు గానీ నిర్వహించినట్లయితే వారి మీద కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా పేకాటలు గానీ, కోడిపందాలు ఆడదానికి, ఆడించడానికి ఎటువంటి అనుమతులు లేవు, ఎవరైనా కోడి పందేలు పేకాట ఆటలు నిర్వహించినట్లయితే వారి మీద కఠినమైన చర్యలు తీసుకుంటామని అని తాళ్లూరు ఎస్ఐ సింగంశెట్టి మల్లికార్జునరావు తెలిపారు. ఏవిధమైనటువంటి అసాంఘిక కార్యకలాపాలు ప్రజల దృష్టికి వచ్చినట్లయితే వెంటనే తెలియజేయాలి అని ఆయన తెలిపారు.



## కలెక్టర్ కార్యాలయంలో నిర్మాణ పనులు పూర్తి చేయాలి


సూర్యప్రతినిధి, మార్కాపురం

కలెక్టరేట్లో జరుగుతున్న నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు. ఈ ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణాలు, మరమ్మతు పనులను శనివారం ఆయన పరిశీలించారు. అంతర్గత రోడ్లు, గ్రీనరీ, 'మీకోసం 'హాలు ఉండాల్సిన తీరు, ఈ ప్రాంగణంలో చేపట్టే ఇతర నిర్మాణాలకు సంబంధించిన ప్రణాళికలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం నాటికి పనుల్లో స్పష్టమైన పురోగతి ఉండాలని చెప్పారు. ఈ దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట డిఆర్ఓ బి.చిన ఓబులేసు, ఇన్చార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, అధికారులు ఉన్నారు.

## వెలిగండ్లలో క్రికెట్ టోర్నమెంట్



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో జరుగుతున్నటువంటి క్రికెట్ టోర్నమెంట్ ఆటగాళ్లను ప్రోత్సహిస్తున్న నియోజకవర్గ మాజీ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు కసునూరి మౌలాలి, ఫోర్ కొట్టిన ప్రతి ఒక్కరికిరూ, 200 సిక్స్ కొట్టిన రూ.500 క్రికెటర్స్‌కి నగదును బహుమతిగా ఇవ్వడం జరిగినిది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా మల్లెబోయిన ప్రసాద్ ఉపాధ్యాయుడు, హరికేశవ ఉపాధ్యాయుడు పాల్గొనడం జరిగినది.



## పదోన్నతిపొందిన జి.పద్మనాభరెడ్డికి సన్మానం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో ప్రస్తుతం సీనియర్ సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జి.పద్మనాభ రెడ్డికి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పదోన్నతిపై పెద్ద దోర్నాల మండల పరిషత్ కార్యాలయంలో శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జి.పద్మనాభ రెడ్డికి ఎంపీడీవో టీ.లక్ష్మీ ప్రసన్న శ్రీను, కుమార్ శర్మ, సిబ్బంది పూలమాలలతో శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.












## ఉత్సాహంగా పివిఆర్ శతాబ్ది ఉత్సవాలు

మొదటి పేజీ తరువాయి ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పలువురు పూర్వ ఉపాధ్యాయులు, ప్రధానోప్యాయులను ఘనంగా సన్మానించారు. వేలాది మంది పూర్వ విద్యార్థులు శతాబ్ది ఉత్సవాలకు తరలిరావడంతో పివిఆర్ ప్రాంగణంలో పండుగ వాతావరణం కనిపించింది.

# రంగభూమి కళా నాటకోత్సవాలు ప్రారంభం

### తొలిరోజు వేడుకల్లో ఎంపి మాగుంట - ఆకట్టుకున్న సంగీత విభావరి, 'బాలనాగమ్మ' నాటకం

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా రంగ భూమి కళాకారుల సంఘం ఒంగోలు ఆధ్వర్యంలో ప్రతినెలా రెండో శనివారం జరిగే సాంస్కృతి కార్యక్రమాల్లో భాగంగా 103వ నెల కార్యక్రమాలుగా మూడు రోజుల నాటక ఉత్సవాల్లో భాగంగా ఎన్టీఆర్ కళాక్షేత్రంలో అత్యంత వైభవంగా నాటకోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఎస్పీబీ కోటీ స్వరాలు వారి ఏసుదాసు పాటల సినీ సంగీత విభావరి జరిగింది. ఆ తర్వాత ఎస్వీ రంగారావు కళా ప్రవంతి కాకినాడ వారి 'చౌకీదార్' సాంఘిక నాటిక ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ నాటికలో సమాజ సేవ చేస్తున్న ఒక ట్రస్టుకు అలాగే రాజకీయ నాయకులకి మధ్య జరిగిన సంఘర్షణలో సమాజ సేవ చేస్తున్న ట్రస్టుదే అంతిమ విజయంగా నాటిక రచయిత దర్శకుడు వెంకన్నబాబు అద్భుతంగా తెలియజేశారు. నటీనటులు తమ ప్రదర్శన ద్వారా ప్రేక్షకులను విశేషంగా అలరించారు. ఆ తర్వాత జరిగిన సభలో పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, గ్రంథలయ సంస్థ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర వీరయ్య చౌదరి, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ రాచగల్లు వెంకట్రావు, బిజేపి జిల్లా అధ్యక్షులు సేగ్గం శ్రీనివాసరావు, వాకా సంజీవరెడ్డి పౌరాణిక రంగస్థల కళాకారులు తదితరులు పాల్గొని పాల్గొన్నారు. తరువాత శ్రీ వెంకటసాయికృష్ణ నాటక కళామండలి కనిగిరి వారి 'బాలనాగమ్మ' జానపద పద్య నాటకం ప్రేక్షకులను అలరించింది. మాయల ఫకీర్, సంగు, పాత్రధారులు, ఇతర నటినటుల నటన ప్రేక్షకులను అలరించింది. ఈ కార్యక్రమంలో రంగభూమి కళాకారుల సంఘం కమిటీ సభ్యులు అంగలకుర్తి ప్రసాద్ ధేనువకొండ సుబ్బయ్య, మాకా ఆంజనేయులు, బాబురావు, రంగారావు, జి.వేంకటరామయ్య, ఎల్చూరి అనంతలక్ష్మి, వాకా సంజీవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# గణతంత్ర వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి: కలెక్టర్

మార్కాపురం, మేజర్‌న్యూస్: నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా విశిష్టతను తెలియజేయడంతో పాటు ప్రజల్లో దేశభక్తి పెంపొందించేలా గణతంత్ర వేడుకల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ.పి.రాజాబాబు ఆదేశించారు. ఇందుకు సంబంధించిన శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆయన దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎస్.వి.కె.పి కళాశాల మైదానాన్ని కలెక్టర్ శనివారం పరిశీలించి ఈ వేడుకలు అక్కడ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లాస్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షల మేరకు మార్కాపురం జిల్లాను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. స్థానికంగా ఈ జిల్లాకు సంబంధించిన విశిష్టతలను ప్రజలకు తెలియజేసేలా, అదేవిధంగా వారిలో దేశభక్తి భావం పెంపొందించేలా ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నూతన జిల్లాలో నిర్వహించే మొదటి గణతంత్ర వేడుకలు చరిత్రలో నిలిచిపోయేలా, పండుగ వాతావరణంలో అట్టహాసంగా ఉండాలన్నారు. వీటికి ప్రజా ప్రతినిధులను ఆహ్వానించడం, ప్రోటోకాల్ విషయంలో ఎలాంటి లోపాలు ఉండకూడదన్నారు. జిల్లాకు తలమానికమైన వెలుగొండ ప్రాజెక్టు, జలజీవన్ మిషన కింద తాగునీటి పంపిణీ వ్యవస్థ, అడవుల విశిష్టత, ఉద్యానరంగ ప్రాధాన్యతతో పాటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు, ఆర్టిజిఎస్, వాట్సప్ గవర్నెన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్, లీన్ యాప్, రెవెన్యూ క్లినిక్లకు సంబంధించిన స్టాల్స్, శకటాలను ఏర్పాటు చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. స్థానికంగా జరిగే ఈ వేడుకలను ప్రత్యక్షంగా చూసే అవకాశం వచ్చినందున విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా చూడాలన్నారు. వీరికి అవసరమైన స్నాక్స్, త్రాగునీరు, కుర్చీలు అందుబాటులో ఉంచాలన్నారు. దేశభక్తి ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. ఈనెల 20వ తేదీ నుంచే విద్యార్థులు, మహిళలు, వర్తకులు, తదితర వర్గాలలో అవగాహన కల్పించేలా చర్చా కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ భవనాలను, మార్కాపురం పట్టణాన్ని త్రివర్ణ విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు. వేడుకల సమయంలో ఎలాంటి పరిస్థితి తలెత్తినా సమర్థంగా ఎదుర్కొనేందుకు అవసరమైన స్థాయిలో వైద్య, అగ్నిమాపక, పోలీసు శాఖలు సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వేడుకల అనంతరం 26వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు సబ్ కలెక్టర్ నివాసంలో ' ఎట్ హోమ్ ' కార్యక్రమం కూడా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో బి.చిన ఓబులేసు, ఇన్చార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, డీఎస్పీ నాగరాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.








## నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి: కలెక్టర్

మార్కాపురం, మేజర్‌న్యూస్: కలెక్టరేట్లో జరుగుతున్న నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు. ఈ ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణాలు, మరమ్మతు పనులను శనివారం ఆయన పరిశీలించారు. అంతర్గత రోడ్లు, గ్రీనరీ, ' మీకోసం ' హాలు ఉండాల్సిన తీరు, ఈ ప్రాంగణంలో చేపట్టే ఇతర నిర్మాణాలకు సంబంధించిన ప్రణాళికలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం నాటికి పనుల్లో స్పష్టమైన పురోగతి ఉండాలని చెప్పారు. ఈ దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట డిఆర్ఓ బి.చిన ఓబులేసు, ఇన్చార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.

# పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేసిన కలెక్టర్

పర్చూరు, మేజర్‌న్యూస్: మండలంలోని. అన్నం బొట్లవారిపాలెం. శనివారం జరిగిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి బాపట్ల జిల్లా కలెక్టర్. డాక్టర్ వినోద్ కుమార్. ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీ భూమి - మీ హక్కు మం చి కార్యక్రమం రెవిన్యూ శాఖ ద్వారా రైతులకు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.భూ సమస్యల పరిష్కరంతో జిల్లా, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. జిల్లాలో భూ సమస్యల పరిష్కరంపై జెసి,ఆర్డీఓలు,తహశీల్దార్లు బాగా పని చేస్తున్నారని తెలిపారు పట్టాదారు పాస్ పుస్తకం పైన రాజ ముద్ర ఉంటుంది పుస్తకం లోపల సువర్ణ అక్షరాలతో రైతు భూమికి సంబంధించి పూర్తి వివరాలు ఉంటాయి.పాస్ పుస్తకం వెనకాల భారత దేశం గొప్పదని ఉంటుందని రైతులకు ఇచ్చే ఈ పాస్ పుస్తకం చాలా ముఖ్యమైందని తెలిపారు. కొన్ని పుస్తకాల్లో కొన్ని తప్పులు వచ్చాయని వాటిని కూడా మళ్లీ ప్రభుత్వానికి పంపించి సరిచేసిన తర్వాత వచ్చే నెల 9న రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. గత మూడు నెలల్లో 26 జిల్లాల్లో 8 వందల నిషేధిత భూముల సమస్యలను పరిష్కరి ంచడం జరిగిందని, అందులో బాపట్ల జిల్లాకు సంబంధించి 350 నిషేదిత భూములు సమస్యను పరిష్కారం చేయడం జరిగిన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ పి.గ్లోరియా, తహశీల్దార్ బ్రహ్మయ్య, రెవెన్యూ శాఖ సిబ్బంది, గ్రామ సర్పంచ్ యన్.ఆనంతమ్మ, మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు సంసుద్దీన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
ఆదివారం 11 జనవరి 2026



# సత్య సాయి ట్రస్ట్ సేవలు అభినందనీయం



రేపల్లె, మేజర్‌న్యూస్: పశువులలో గర్భకోశ వ్యాధుల చికిత్సకు సత్య సాయి ట్రస్ట్ వారి సౌజన్యం తో పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ చేపడుతున్న సేవలు అభినందనీయం అని మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొప్పనాతి రాజశేఖర్ అన్నారు. శుక్రవారం రేపల్లె మండలం లో లంకెవానిదిబ్బ గ్రామం లో పశువులకు ఉచిత గర్భకోశా సంబంధిత వ్యాధులకు సంబందించిన చికిత్స శిబిరంను రాజశేఖర్ ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతుల పట్ల రైతులకు జీవనాధారమైన పశువుల పట్ల కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని తద్వారా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం రైతులను ఆదుకోవడమే అన్నారు. ఈ పశువులను స్పెషలిస్ట్ గైనకాలజిస్ట్ డాక్టర్ సుధాకర్ పరీక్షించి తుమ్మల వైద్యురాలు డాక్టర్ మీనాక్షి దేవికి తదుపరి కార్యక్రమం గురించి వివరించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ క్యాంపు లో వచ్చినా తిరగకట్టే పశువులను, గర్భ కోశా సంబందించిన వ్యాధుల వున్నా పశువులను పరీక్షించి ఇక్కడ పశువులు లో మినరల్ లోపం వున్నదని గుర్తించి వాటికి తగిన వైద్య సేవలు అందించియున్నారు .ఈ శిబిరం లో 29మంది పాడి రైతులకు గాను 128 పశువులు రావటం జరిగినది..వీటిలో. గైనిక్ కేసులు 26, డివర్మింగ్ 75,డి టికింగ్ 25...కేసులు పరీక్షించటం జరిగిందని డాక్టర్. మీనాక్షి దేవి తెలియచేసారు.సత్య సాయి ట్రస్ట్ వారు 50 కేజీ ల మినరల్ మిక్చర్, 10 లీటర్ ల కాల్షియం, 10 లీటర్ ల లివర్ టానిక్, ఎదకు రావటానికి మందులు వీటితో పాటు 70 జామ మొక్కలు అందించారు. ఈ కార్యక్రమం లో రేపల్లే కూచినపూడి డాక్టర్ హేమాప్రియ,డాక్టర్. కరీముల్లా, డాక్టర్. ప్రియాంక ,డాక్టర్. రోషన్ బేగ్, డాక్టర్. మహేష్, సొసైటీ అధ్యక్షులు పి. బాల కోటేశ్వరరావు, గ్రామ పెద్దలు మీరసాహెబ్,భూశంకర్, బిక్షం, బాబురావు, వెంకటేశ్వరరావు, గాంధీ, వీరాజు నాగరాజు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, గోపాలమిత్ర వర్ధన్, రత్నం, బాబురావు, ఏ హెచ్ ఏ లు, రైతులు పాల్గొన్నారు.

## వరి ధాన్యాన్ని సంరక్షించుకోవాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: వాయుగుండం ప్రభావం వలన వర్షాలు పడే అవకాశం ఉన్నందువలన రైతులు వరి ధాన్యం సంరక్షించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి అవ్వారు మహేష్ బాబు సూచించారు. వాయుగుండం ప్రభావం వల్ల రెండు రోజులు పాటు వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులందరూ ఎక్కడైతే కల్లాల మీద ధాన్యం ఉన్నట్లయితే టార్పాలిని పట్టాలతో కప్పుకోవాలని అలాగే ధాన్యమును గోడౌన్ లలో తరలించుకొని జాగ్రత్తపరచుకోవాలని తెలిపారు. అలాగే ఎవరికైనా టార్పాలిన్లు పట్టలు కావాల్సిన వారు వ్యవసాయ శాఖ లో రైతు సేవ కేంద్రాల వారిని సంప్రదించి అక్కడ ఉన్న పట్టలు తీసుకొని కప్పుకొని మరల తిరిగి ఇవ్వాలని తెలిపారు. రైతులందరూ కూడా ఈ ముఖ్య సూచనలు పాటించాలని ఎక్కడైతే వరి పనల మీద ఉన్నట్లయితే నీరుని నిలవకుండా పొలాల్లో బయటకు పంపించాలని సూచించారు. రైతులు ఈ జాగ్రత్తలు పాటించి వారి ధాన్యమును జాగ్రత్తపరుచుకోవాలని తెలిపినారు. పొలాల్లో నీరు బయటకి వెళ్లిన వెంటనే 2 శాతం ఉప్పు ద్రావణం పనల మీద పిచికారి చేయాలని సూచించారు.




## ఏ బి ఆర్ కళాశాలలో వివేకానంద జయంతి వారోత్సవాలు

రేపల్లె మేజర్‌న్యూస్: భారతదేశంలోనే కాక ప్రపంచ దేశాలలో యువతకు ఆదర్శమైన స్వామి వివేకానంద యొక్క రచనలు, వ్యక్తిత్వాన్ని నేటి విద్యార్థులు ఆదర్శవంతంగా తీసుకొని ముందుకు నడవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి సి రవిచంద్ర కుమార్ కోరారు. శుక్రవారం స్థానిక శ్రీ ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రేపల్లె నందు స్వామి వివేకానంద 163 వ జయంతి వారోత్సవాలలో భాగంగా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ రవిచంద్ర మాట్లాడుతూ మాట్లాడుతూ స్వామి వివేకానంద యొక్క శక్తివంతమైన సూక్తులను ప్రతీ రోజు పఠనం చేసి స్ఫూర్తి పొందాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగా విద్యార్థులలో స్వామి వివేకానంద స్ఫూర్తిని నింపేందుకు యువతపై స్వామి వివేకానంద ప్రభావం అనే అంశంపై వ్యాస రచన పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఎన్ సి సి అధికారి కే బాలాగురవయ్య యొక్క పర్యవేక్షణలో ఎన్ సి సి విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీరామ నామస్మరణ కోటి మహోత్సవాలు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామ పంచాయతీ కి చెందిన అద్దెపల్లి గ్రామంలో శ్రీరామ నామ క్షేత్రం లో 75వ శ్రీరామ నామ స్మరణ కోటి వజ్రోత్సవ మహోత్సవాలు శనివారం నాటికి ఏడవ రోజుకు చేరి ముగిశాయి.ఉదయం గం 4 లకు జై మార్కండేయ భజన భక్త సమాజం ఆర్గనైజర్ వంగర వీరాంజనేయులు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రభాత సేవ నిర్వహించారు.గం7లకు శ్రీ కోదండరామ ప్రభువుకు సహస్రనామార్చన పూజ జరిపారు. గం 8.లకు శ్రీరామ యజ్ఞాన్ని జరిపారు. యజ్ఞంలో కొన్నిపాటి భాస్కరరావ, సూర్యకు మారి,బట్టు హేమశంకర్, ధనలక్ష్మి, పాలకుర్తి రామకృష్ణ (రాము)..దేవి,కుందేటి శ్రీమన్నా రాయణ,నాగమణి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం తాతావారి పాలెం కు చెందిన వాకా గోవర్ధన ఆధ్వర్యంలో శ్రీరామ రామ సబ్తాక్షరి పటంతో నగరోత్సవం నిర్వహిం చారు. ఈ కార్యక్రమాలను రామనామ క్షేత్రం అధ్యక్షు లు కొన్నిపాటి భాస్కరరావు, తిరువీధుల దేవాజీ, కాగిత ఆంజనేయులు, వంగర చలమయ్య సిద్ధాంతి పర్యవేక్షించారు.

## చీరాల రైల్వేస్టేషన్‌లో విస్తృత తనిఖీలు



చీరాల, మేజర్‌న్యూస్: గుంటూరు జిల్లాలో జరిగిన ఒక భారీ దొంగతనం కేసుకు సంబంధించిన నేరస్తులు రైలులో చీరాల వైపు వస్తున్నారనే విశ్వసనీయ సమాచారం అందడంతో, బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ ఎండీ. మోయిన్ పోలీస్ సిబ్బందిని అప్రమత్తం చేశారు.జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల ప్రకారం చీరాల డీఎస్పీ మోయిన్ ఆధ్వర్యంలో చీరాల రైల్వే స్టేషన్‌లో విస్తృత స్థాయిలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా చీరాల మీదుగా వెళ్లే పలు రైళ్లలో ప్రయాణికుల సామగ్రిని పరిశీలిస్తూ, అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.ఈ తనిఖీల్లో టూ టౌన్ సీఐ నాగభూషణం, ఎస్సై వెంకటేశ్వర్లు, వేటపాలెం ఎస్సై జనార్ధన్‌తో పాటు ఆర్‌పీఎఫ్, జీఆర్‌పీ పోలీసులు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో కూడా భద్రతను కట్టుదిట్టం చేసి, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.ఈ సందర్భంగా డి.ఎస్.పి ఎండి మోయిన్ మాట్లాడుతూ, ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యమని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. నేరస్తులను పట్టుకునే దిశగా ఈ తనిఖీలు కొనసాగుతాయని వారు తెలిపారు.

## నేరాలపై శక్తి టీం అవగాహన



కారంచేడు, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర ఆదేశాల మేరకు కారంచేడు మండలం స్వర్ణ గ్రామంలో శనివారం చీరాల సబ్ డివిజన్ శక్తి టీం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామంలో ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్( 181, 112, 1930) కు సమాచారం అందించాలని కోరారు. సంక్రాంతికి ఊర్లు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు పాటించాలని ఊర్లు వెళ్ళేటప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలని ఇంట్లో విలువైన వస్తువులను ఉంచరాదని సూచించారు. అనంతరం డ్రగ్స్ నివారణ, ఆత్మరక్షణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు కార్యక్రమంలో శక్తి బృందం పాల్గొన్నారు.



## నేడు దేవస్థానం ఆవరణలో ముగ్గుల పోటీలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో స్థానిక సంతూర్, వాసవి క్లబ్ వాసవి వనితా క్లబ్బుల ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించబడతాయని నిర్వాహకులు తెలిపారు.శనివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆవరణలో ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి ముగ్గుల పోటీలు నిర్వహించబడతాయని వారు పేర్కొన్నారు.ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.ప్రథమ బహుమతి,ద్వితీయ బహుమతి,తృతీయ బహుమతులు ఇవ్వబడతాయన్నారు.పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందించ బడతాయని వారు పేర్కొన్నారు.వివరాలకు తూనుగుంట్ల నాగభూషణం,పెనుగొండ నాగరాజ కుమారిలను సంప్రదించాలని వారు పేర్కొన్నారు.



## మృతుని కుటుంబానికి గ్రేస్ ఫౌండేషన్ ఆర్థిక సాయం

అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: మండల కేంద్ర మైన అమృతలూరు గ్రామ ఉత్తర దళితవాడ కు చెందిన బర్మా మోహన్ రావు(మరియదాసు)(58)శుక్రవారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు.విషయం తెలుసుకున్న గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ కైతేపల్లి షాలెం రాజు మృతుడు మోహన్ రావు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మృతుని మట్టి ఖర్చుల నిమిత్తం రూ 5000 లు ఆర్థిక సహాయాన్నీ మోహన్ రావు భార్య నాగరాజ కుమారి కి తెలుగు బాప్టిస్ట్ చర్చ్ దక్షిణం రెవరెండ్ పాస్టర్ మాడుగుల వినయ్ బాబు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు అత్తోటరమేష్,ఎస్ఎంసి చైర్మన్ ఆరెమండ వినయ్ బాబు, మానుకొండ రవికుమార్,కనగాల తేజ,ఆరెమండ సుధాకర్,సంఘ పెద్దలు కనగాల ప్రభాకర్,బర్మా నీలాంబరం,సంఘస్తులు పాల్గొన్నారు.



## పంచవృత్తులకు రక్షణ కల్పించాలి

వేటపాలెం మేజర్‌న్యూస్ : అసంఘటిత కార్మిక వర్గానికి చెందిన కమ్మరి, వడ్రంగి, కంచరి, శిల్పి, స్వర్ణకార వృత్తిదారులకు సంక్షేమ ఫలాలు అందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ పంచవృత్తిదారుల సంఘం డిమాండ్ చేసింది. సీనియర్ కార్పెంటర్ సోమన హనుమంతరావు, ఉపాధ్యాయుడు శ్రీపాల శెట్టి భార్గవిరామ్‌లు బాబాసాహెబ్ అంబేద్కర్, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం యాత్రను ప్రారంభించారు. బాపట్ల జిల్లా పంచవృత్తిదారుల సంఘం కన్వీనర్ ఎన్.ప్రతాపరెడ్డి మాట్లాడుతూ, నిర్మాణ రంగంపై విధించే సెజ్ నుంచి రూ.1 కేటాయించి వృత్తిదారులకు ప్రమాద బీమా అమలు చేయాలని, 50 ఏళ్లు నిండిన వారికి నెలకు రూ.7,000 పెన్షన్, ప్రమాదాల్లో అవయవాలు కోల్పోయిన వారికి నెలకు రూ.10,000 పెన్షన్ ఇవ్వాలని, విశ్వకర్మ పథకాన్ని అన్ని చేతివృత్తులకు పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంచవృత్తిదారుల సంఘం సభ్యులు మంకెన యోహాను, షేక్ సుభానీ, షేక్ రసూల్, జగ్గారపు మహేష్, పసుపులేటి శివప్రసాద్, కాటి మరియదాస్, గద్దె నాగార్జున, తాతా సుభాష్, ఎన్.భగవాన్ రెడ్డి, బాబు, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## మౌంట్‌ఫోర్ట్ పాఠశాల్లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు






రేపల్లె, మేజర్‌న్యూస్: సంక్రాంతి అనేది ప్రధానంగా దక్షిణ భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగని మౌంట్ పోర్ట్ పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ కిరణ్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యా ర్థులు తల్లిదండ్రులకు చిన్నారులకు ముగ్గులు పోటీలను నిర్వహించారు. అనంతరం సంక్రాం తికి చిహ్నమైన భోగిమంటలను పాఠశాల ఆవరణలో వేశారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బ్రదర్ కిరణ్ మాట్లాడుతూ ముఖ్యంగా రైతులు వారి యొక్క కష్టార్జితాన్ని చేతికి వచ్చిన పంటలతో ఆనం దంతో కుటుంబం అంతా కలిసి ఎంతో ఆనందంగా ఈ పండుగని జరుపుకుంటారని కావున రైతులు అందరూ బాగుంటే మన దేశం మొత్తం బాగుంటుందని అలాంటి రైతులను ప్రతి ఒక్కరూ గౌరవించుకోవాలని రైతు లేకపోతే మనకు తినటానికి తిండి కూడా దొరకదని ఈ విషయాన్ని సమాజంలో ప్రతి ఒక్కరు గమనించి రైతులకు రాజుగా చూడాలని కోరారు. అనంతరం ముగ్గుల పోటీల గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. శిశు తరగతి చిన్నారులకు భోగిపళ్ళతో తల్లిదండ్రులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక నృత్యాలతో, రంగురంగుల రంగ వల్లులతో పాఠశాల అంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల ఉపకరణాల గుర్తింపు శిబిరం

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల బాయ్స్ హైస్కూల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన దివ్యాంగుల ఉపకరణాల గుర్తింపు శిబిరాన్ని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు అవసరమైన సహాయక పరికరాలు, చేతి కర్రలు తదితర ఉపకరణాల కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో AMC చైర్మన్ కౌతువరపు జనర్ధన్ , మున్సిపాటీ చైర్మన్ మించాల సాంబశివరావు పిక్కి నారాయణ కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. దివ్యాంగుల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన సహాయాన్ని అందించేందుకు ఈ శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు.



## ఉచిత నేత్ర వైద్య పరీక్షలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం దుండివారిపాలెం పంచాయతీ బిడారుదిబ్బ గ్రామంలో రెడ్డి సేవా మిత్ర ఆధ్వర్యంలో ఫోకస్ నేత్ర వైద్యులు ఉచిత నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు కిషోర్, దిలీప్ పాల్గొని ఉచిత నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. శుక్లాల ఆపరేషన్లు 18 మందికి చేయాలని గుర్తించారు. వీరిని రేపల్లె తీసుకెళ్లి శుక్లాల ఆపరేషన్ చేయిస్తామని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సేవా మిత్ర అధ్యక్షులు నంగు గోవర్ధన రెడ్డి, గౌరవ అధ్యక్షులు చీరాల శ్రీనివాసరెడ్డి, కోశాధికారి హరిబాబు రెడ్డి, సెక్రెటరీ ఎట్రా ప్రసాదురెడ్డి, అట్ల అయ్యప్పరెడ్డి, మందపాటి పరమానందకుమార్, మాజీ ఎంపీటీసీ శివా రెడ్డి, దొంతిరెడ్డి ఏడుకొండల రెడ్డి, పున్నారావు చౌదరి తదితరులు పాల్గొన్నారు

## వైద్యశాల ప్రసూతి విభాగంలో వేడి నీళ్ల సదుపాయం



బాపట్ల, మేజర్‌న్యూస్: మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బాపట్ల ఏరియా ఆసుపత్రికి గ్రీజర్ తో వేడి నీళ్ల సరఫరా సదుపాయం ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆదేశాల మేరకు ఏర్పాటు చేయటం జరిగింది సోమవారం నుండి ఏరియా ఆసుపత్రిలోని ప్రసూతి విభాగంలో గర్భిణీ స్త్రీలకు చిన్నారులకు వేడి నీళ్ళు సరఫరా చేయడం జరుగుతుందని బాపట్ల ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కొప్పుల సిద్ధార్థ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రీజర్లను వితరణ చేసిన కర్లపాలెం మండల మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులకు బాపట్ల మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులకు ఈ సందర్భంగా డాక్టర్ సిద్ధార్థ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




## బస్సులు లేక ప్రయాణీకుల ఇబ్బందులు

పర్చూరు మేజర్ న్యూస్. సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థులు. దూర ప్రాంతాల నుండి. తమ కుటుంబ సభ్యులతో పండుగ జరుపుకునేందుకు వస్తున్న వారికి బస్సులు. సకాలంలో రాకపోవడంతో రాత్రి సమయాల్లో బస్టాండ్ ఆవరణలో గంటలకోలది వేచి ఉండాల్సిన. వస్తుందని బాలింతలు. పసి పిల్లలతో. తీవ్ర ఇబ్బంది పడుతున్నామని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పండుగ సమయాల్లో బస్సులు సర్వీసులు పెంచి ప్రయాణికులను త్వరితగతిన తమ గమ్యస్థానాలకు చేర్చాలని. ప్రయాణికులు కోరుకుంటున్నారు.

## ఘనంగా జాతీయ యువజన దినోత్సవం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల లో స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంను శనివారం కాలేజీ కాన్ఫరెన్స్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (IIC) ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమ ప్రారంభంలో జాతీయ యువజన దినోత్సవ ప్రాముఖ్యతను, యువతను దేశ నిర్మాణంలో కీలక పాత్రధారులుగా తీర్చిదిద్దడంలో స్వామి వివేకానంద ఆలోచనల ప్రాసంగికతను వివరించారు. ఈ కార్యక్రమానికి డా. చల్లా వెంకట లక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఇంగ్లీషు విభాగం, బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల, వనరుల వ్యక్తిగా పాల్గొన్నారు. ఆమె తన ప్రసంగంలో యువత దేశాభివృద్ధిలో పోషించా ల్సిన పాత్రను వివరించి, విద్యార్థులు ఆత్మవి శ్వాసం, క్రమశిక్షణ, నూతన ఆలోచనలను అలవరచుకోవాలని సూచించారు. స్వామి వివేకానంద, ప్రసిద్ధ వాక్యం సర్వశక్తి మీలోనే ఉంది, మీరు ఏదైనా చేయగలను ప్రస్తావిస్తూ, ఆ ఆదర్శాలను విద్యా, వ్యక్తిగత జీవితాల్లో అమలు చేయాలని విద్యార్థులకు హితవు పలికారు. ఈ కార్యక్రమానికి లెనిన్ బాబు, ఉపాధ్యక్షుడు, (IIC) కన్వీనర్‌గా వ్యవహరి ంచారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆవిష్కరణాత్మక దృక్పథాన్ని పెంపొందించడంలో ఎంతో దోహదపడతాయని ఆయన తెలిపారు. జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమం ప్రేర ణాత్మక ంగా ముగిసింది. స్వామి వివేకానంద ఆదర్శాలను అనుసరిస్తూ, వ్యక్తిగత అభివృద్ధి మరియు దేశాభివృద్ధికి కృషి చేయాలనే సందే శాన్ని ఈ కార్యక్రమం విద్యార్థులకు అందించింది.



## స్వచ్ఛ ఆర్టీసీలో కార్మికులకు దుప్పట్లు, చీరలు పంపిణీ

చీరాల మేజర్‌న్యూస్: స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా APSRTC జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో చీరాల బస్టాండ్ వద్ద "స్వచ్ఛ ఆర్టీసీ" పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు, చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సన్నపురెడ్డి సురేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 25 డిపోలలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు. పారిశుధ్య కార్మికులకు అవసరమైన డస్ట్ బిన్స్, చలికోట్లు, ప్రత్యేక దుస్తులు సహా ఇతర అవసరమైన వస్తువులను అందిస్తూ వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యాజ్యోతి పుస్తకాలు ఉపయోగించుకోవాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పెదగొల్లపాలెంలో విద్యా జ్యోతి పదవ తరగతి విద్యార్థులకు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సభకు ప్రధాన ఉపాధ్యాయులు సుభాషిణి అధ్యక్షత వహించగా జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, ఎస్ఎంసి చైర్ పర్సన్ కె.సుస్మిత, వైస్ చైర్మన్ కె.కోటేశ్వరరావులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ వారు అందజేసిన విద్యా జ్యోతి పుస్తకాన్ని విద్యార్థులు చక్కగా వినియోగించుకుని వంద శాతం ఫలితాలతో పాఠశాలకు మండలానికి మంచి పేరు తీసుకురావాలని జడ్పిటిసి వేణు గోపాల్ రెడ్డి ఆకాంక్షించారు .చదువు మాత్రమే మనకు గౌరవాన్ని తెచ్చిపెడుతుందని విద్యార్థులతో చెప్పారు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతిలో జరిగిన స్టూడెంట్ అసెంబ్లీకి ఎంపికైన పేర్లి సహస్రకు ప్రత్యేక అభినందనలతో ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పంపిన అభినందన పత్రాన్ని , క్యాలెండర్ను ఈ సం దర్భంగా విద్యార్థినికి అందించి ఆశీర్వదించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మల్లికార్జున రెడ్డి, శ్రీనివాస రావు, బాపూజీ రెడ్డి, ఆదంబి హేమలత, వెంకటేష్, నాగరాజు , రాంబాబు రెడ్డి పాల్గొన్నారు.



## పట్టణం వీడి సొంత గ్రామాలకు..

పర్చూరు, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ సమీపిస్తుడంతో. పట్నంలో నివసించేవారు కుటుంబ సభ్యులతో కలిసి పండుగ చేసుకునేందుకు సొంత గ్రామాలకు చేరుకుంటున్నారు. పాఠశాలలకు కాలేజీలకు సెలవులు కావడంతో విద్యార్థులతో బస్టాండ్ ఆవరణ కిటకిటలాడుతున్నాయి సకాలంలో బస్సులు రాకపోవడంతో. ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. తమ కుటుంబ సభ్యుల రాకతో కుటుంబ సభ్యుల ఆనందం వెల్లి విరుస్తోంది మహిళలు పిండి వంటలు తయారు చేసుకోవడం నిమగ్నం అయిపోయారు.

## ఎస్‌డబ్ల్యూపిసి పరిశీలించిన అధికారుల బృందం




సంతనూతలపాడు, మేజర్ న్యూస్: సంతనూతలంపాడు మండల కేంద్రంలో ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రము, ఓ.హెచ్.ఎస్.ఆర్ ట్యాంక్ కోఆర్డినేషన్ కార్యక్రమాలను డిఎల్పిఓ పద్మ, ఎంపీడీవో డి.సురేష్ బాబు పరిశీలించారు. సంతనూతలపాడు గ్రామంలో శానిటేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని డిఎల్‌పిఓ పద్మ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదేవిధంగా వాటర్ ట్యాంక్ క్లోరినేషన్ కార్యక్రమాలను పగడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో సురేష్ బాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అరుణ్ కుమారి, సంతనూతలపాడు పంచాయతీ అభివృద్ధి అధికారి ఆర్. శ్రీనివాసులు పంచాయతీ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ వై.మణి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు సరఫరాలో అంతరాయం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల సబ్ స్టేషన్స్ నందు ఈ నెల 11వ తేదిన దోర్నాల టౌన్ నందు 11కెవి లైన్ మెయింటనెన్స్, ట్రీ కటింగ్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తులు మరియు లైన్ల మార్పు దృష్ట్యా ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుంది. విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు దోర్నాల టౌన్, తిమ్మాపురం, ఐనముక్కల, కడప రాజుపల్లి, విద్యుత్ వినియోగదారులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాము. కనుక విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించగలరని ఆశిస్తున్నాము.

# పట్టదారు పుస్తకాలు పంపిణీ చేసిన కలెక్టర్

పర్చూరు, మేజర్‌న్యూస్: మండలంలోని. అన్నం బొట్లవారిపాలెం. శనివారం జరిగిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి బాపట్ల జిల్లా కలెక్టర్. డాక్టర్ వినోద్ కుమార్. ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీ భూమి – మీ హక్కు మంచి కార్యక్రమం రెవిన్యూ శాఖ ద్వారా రైతులకు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. భూ సమస్యల పరిష్కరంతో జిల్లా, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. జిల్లాలో భూ సమస్యల పరిష్కరంపై జెసి,ఆర్డీఓలు,తహశీల్దార్లు బాగా పని చేస్తున్నారని తెలిపారు పట్టాదారు పాస్ పుస్తకం పైన రాజ ముద్ర ఉంటుంది పుస్తకం లోపల సువర్ణ అక్షరాలతో రైతు భూమికి సంబంధించి పూర్తి వివరాలు ఉంటాయి. పాస్ పుస్తకం వెనకాల భారత



దేశం గొప్పదని ఉంటుందని రైతులకు ఇచ్చే ఈ పాస్ పుస్తకం చాలా ముఖ్యమైందని తెలిపారు. కొన్ని పుస్తకాల్లో కొన్ని తప్పులు వచ్చాయని వాటిని కూడా మళ్లీ ప్రభుత్వానికి పంపించి సరిచేసిన తర్వాత వచ్చే నెల 9న రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత సంవత్సరము కాలంగా రైతుల భూ సమస్యలను పరి ష్కరం చేయాలని, రెవెన్యూ సమస్యలకు సంబంధించి జిల్లా కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలని ఆదేశిస్తునరని . గత మూడు నెలల్లో 26 జిల్లాల్లో 8 వందల నిషేధిత భూముల సమస్యలను పరిష్కరి ంచడం జరిగిందని, అందులో బాపట్ల జిల్లాకు సంబంధించి 350 నిషేదిత భూములు సమస్యను పరిష్కారం చేయడం జరిగింన్నారు.

ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ పి.గ్లోరియా, తహశీల్దార్ బ్రహ్మయ్య, రెవెన్యూ శాఖ సిబ్బంది, గ్రామ సర్పంచ్ యన్.ఆనంతమ్మ, మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు సంసుద్దీన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర కార్పెంటర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెంలో కార్పెంటర్ అసోసియేషన్ లో రాష్ట్ర కార్పెంటర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్ శ్రీనివాస్ రావు కార్పెంటర్ అసోసియేషన్ మాజీ కోశాధికారి నేడు మేడూరి సుధాకర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్పెంటర్ సన్నమూరి శ్రీనివాస్ ,మోదిని నాగబాబు ,వల్లభాపురం సాంబశివరావు ,నూతలపాటి శ్రీనివాస్ , డీజే మల్లెల, ఇస్రాయిలు తదితరులు పాల్గొన్నారు.



## ఖాతాదారుల సేవలో గుంటూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు

రేపల్లె, మేజర్‌న్యూస్: ది గుంటూరు కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ రేపల్లెలో శాఖను ఏర్పాటు చేయడం వలన ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తామని బ్యాంకు చైర్మన్ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ తెలిపారు శనివారం పట్టణంలో శనివారం బ్యాంక్ 22 శాఖను పట్టణంలో ప్రారంభించిన అనంతరం చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఖాతాదారులు ది గుంటూరు కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ద్వారా మెరుగైన సేవలు పొందుకొని ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. బ్యాంక్ 22వ శాఖను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ద్వారా ప్రారంభోత్సవం చేయడం సంతోషాన్ని ఇచ్చిందని చైర్మన్ గా ఎన్నికై సమయంలో బ్యాంక్ టర్నోవర్ 380 కోట్లుగా వున్న ప్రస్తుతం 1100 కోట్లుకు అభివృద్ధి సాధించిందని రిజర్వ్ బ్యాంక్ లైసెన్స్ కలిగి ఉన్న ఈ బ్యాంకు ఖాతాదారులకు కల్పిస్తున్న వివిధ రుణాలు, ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం కల్పిస్తున్నామని, ఐదుగురు చిన్న వ్యాపారస్తులు గ్రూప్గా కలిసి గ్రూప్ లోను పొందవచ్చు అని, లాకర్ల సౌకర్యం కూడా కల్పించామని, ఖాతాదారులు ఉపయోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మర్రెడ్డి బసివి రెడ్డి, డైరెక్టర్లు, సిఈఓ, బ్రాంచ్ మేనేజర్ కె. దొర స్వామి, పలువురు ప్రముఖులు, నాయకులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

చుండూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: సంక్రాంతి పర్వదినాలను పురస్కరిం చుకుని చుండూరు సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో సంక్రాంతి ముందస్తు వేడుకలను నిర్వహిస్తున్నట్లు చుండూరు సెక్టార్ సూపర్వైజర్ శకుంతల తెలిపారు. శనివారం దుండిపాలెం 2 అంగన్వాడి కేంద్రంలో ముందస్తు సంక్రాంతి వేడుకలను అంగన్వాడి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి ప్రాంగణంలో రంగుల ముగ్గులతో అలంకరించారు. సూపర్వైజర్ శకుంతల మాట్లాడుతూ పిల్లలకు విద్యుత్ తో పాటు తెలుగు సాంప్రదాయాన్ని అలవరిస్తున్నామ న్నారు. పూర్వీకులు ఏర్పాటు చేసిన ఆచరణలను పిల్లలకు వివరిస్తున్నామన్నారు. ప్రజలందరి జీవితాల్లో వెలుగు నింపాలని ఆశిస్తూ పిల్లలకు మరియు తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా చిన్నారులకు



భోగి పళ్ళు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పిల్లలకు వివిధ రకాల వేషధారణలో తల్లుల ముందు అలరించారు. పిల్లల సినీ,జానపద, నృత్యాలు,నాటికలు,దేశభక్తి గీతాలు, కోలాటం వంటి సాంస్కృతిక ప్రదర్శనలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్తలు హైమావతి, అనూష,వెంకటేశ్వరమ్మ నాగేంద్రమ్మ, హెల్పర్లు శివలక్ష్మి,సుభాషిని సామ్రాజ్యం,విజయలక్ష్మి,తల్లులు పాల్గొన్నారు.



## బిడారుదిబ్బలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం దుండివారిపాలెం పంచాయతీ బిడారుదిబ్బ గ్రామంలో రెడ్డి సేవా మిత్ర ఆధ్వర్యంలో ఫోకస్ నేత్ర వైద్యులు ఉచిత నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు కిషోర్, దిలీప్ పాల్గొని ఉచిత నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. శుక్లాల ఆపరేషన్లు 18 మందికి చేయాలని గుర్తించారు. వీరిని రేపల్లె తీసుకెళ్లి శుక్లాల ఆపరేషన్ చేయిస్తామని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సేవా మిత్ర అధ్యక్షులు నంగు గోవర్ధన రెడ్డి, గౌరవ అధ్యక్షులు చీరాల శ్రీనివాసరెడ్డి, కోశాధికారి హరిబాబు రెడ్డి,సెక్రెటరీ ఎట్రా ప్రసాదురెడ్డి,అట్ల అయ్యప్పరెడ్డి, మందపాటి పరమానందకుమార్,మాజీ ఎంపీటీసీ శివా రెడ్డి,దొంతిరెడ్డి ఏడుకొండల రెడ్డి,పున్నారావు చౌదరి తదితరులు పాల్గొన్నారు

## 12న కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

సూర్యప్రతినిధి, బాపట్ల

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీల పై ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా డాక్టర్ వి.వినోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుం దని, జిల్లా కలెక్టరేట్ తో పాటుగా ప్రతి రెవెన్యూ డివిజన్ లో మరియు మండల తహశీల్దార్ల కార్యాలయాలలో ను తహశీల్దార్లు, ఎంపీ డి ఓ లు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అర్జీదారులు అందజేసిన అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు




సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునని, Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని, పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు తప్పకుండా హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



## స్వశానంలో సగం కాలిన మృతదేహం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: స్వశానంలో సగం కాలిన మృతదేహం లభ్యమయ్యిందని ఎస్ ఐ రవీంద్ర తెలిపారు. కర్లపాలెం మండలం గణపవరం పంచాయతీ పరిధిలోని దేవుని మాన్యం కాలనీ సమీపంలో ఉన్న శ్మశానంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల సమాచారంతో సంఘటన స్థలానికి వెళ్లి మృత దేహమును సి ఐ హరికృష్ణ, ఎస్ ఐ రవీంద్ర సిబ్బంది తో వెళ్లి పరిశీలించారు. గణపవరం గ్రామానికి చెందిన మానుకొండ దాస్ 70 మృతదేహం గా గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.



## పేద ప్రజలకు అండగా సీఎం సహాయనిధి

దర్శి, మేజర్‌న్యూస్: ప్రజా ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపేట వేసిందని పేద ప్రజలకు అండగా సీఎం సహాయ నిధి ఉందని టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 5 లక్షల రూపాయల ఎల్.ఓ.సి చెక్‌ని డాక్టర్ లలిత్ సాగర్ అందచేశారు. తాళ్లూరు మండలం, తురకపాలెం గ్రామానికి చెందిన కుమ్మిత శ్రీనివాసరెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్ లో వైద్యం నిమిత్తం ఐదు లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్‌ఓసిను తెలుగుదేశం పార్టీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కుమ్మేత సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన చర్చిని ప్రారంభించిన ఎస్సై అజయ్‌బాబు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పి.తక్కెళ్ళపాడు క్రిస్టియన్ పాలెంలో శనివారం నూతనంగా నిర్మించిన కవనెంటు చర్చిని సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పాస్టర్ జి.విలియం అధ్యక్షత వహించగా కార్యక్రమాన్ని సంఘ నాయకులు పేముల పెద్ద బ్రహ్మయ్య తదితరులు పర్యవేక్షించారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలకు తక్కెళ్ళపాడు గ్రామ నేత జిల్లా టిడిపి నాయకులు కుంచాల రాజు, సంతనూతలపాడు ఎంపీపీ. బుడంగుంట. విజయ మరొక ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ విలియం ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు. ఈ చర్చి



నిర్మాణానికి జడ్పీ నిధులతో పాటు దాతలు జిల్లా టిడిపి నాయకులు కుంచాల రాజు తదితర దాతలు చేయూతనందించారు. అనంతరం ప్రార్థన పరులకు, గ్రామస్తులకు ప్రేమ విందును ఏర్పాటు చేశారు. చర్చి నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు పేముల పెద బ్రహ్మయ్య తన ప్రసంగంలో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కవనెంట్ చర్చిస్ డైరెక్టర్ సిహెచ్ ఇజ్రాయిల్, సీనియర్ పాస్టర్ కొమ్మూరి రమేష్, పలు గ్రామాల పాస్టర్లు, తక్కెళ్ళపాడు గ్రామ నాయకులు బొడ్డపాటి చలపతిరావు, బొలినేని వెంకటేశ్వర్లు, ఆలూరి వెంకటేశ్వర్లు, బండారు రత్తయ్య, గోరంట చిరంజీవి, కొల్లి రాజేష్, కొల్లి లక్ష్మీనారాయణ, సర్వేపల్లి శీను, నువ్వుల వెంకట్రావు, సంఘ పెద్దలు ప్రేమల పెద్ద బ్రహ్మయ్య, పి. ప్రకాశం, తగరం కోటయ్య, కావూరి యోహాన్, ప్రేమల చిన బ్రహ్మయ్య, క్రిస్టియన్ పాలెం వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో సంక్రాంతి సంబరాలు




సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలో మెయిన్ రోడ్డు రామాలయం దగ్గర ఈనెల 14వతేది బుధవారం సంక్రాంతి సంబరాలు సందర్భంగా మహిళలకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయనున్నట్లు కార్యక్రమానికి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరవుతున్నట్లు సిఎస్‌పురం పట్టణంలోని మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు, మండల టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు,గ్రంధిహేమసుందరం తెలిపారు. ఈసందర్భంగా శనివారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, మన్నేపల్లి శ్రీనివాసులు, గ్రంధిహేమసుందరం,బోయిన మాలకొండయ్య, ఎస్పీ నాయుడు, మహబూబ్ బాషా,పఠాన్ ఖాజా తదితరులు ఉన్నారు.

## ఫ్లైఓవర్‌పై మోటార్ సైకిల్ ఢీకొన్న కారు

### ఒకరు మృతి, ఇరువురికి గాయాలు





బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన బేస్తవారిపేట ఫ్లైఓవర్‌పై శనివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందగా ఇరువురికి గాయాలయ్యాయి. కంభం నుండి గిద్దలూరు వెళ్తుండగా ఎదురుగా వస్తున్నటువంటి కారు ఢీకొనడంతో నంద్యాల జిల్లా గాజులపల్లికి చెందిన అల్లా బాకస్(30) ప్రమాద సంఘటనలోనే మృతి చెందాడు. మోటార్ సైకిల్‌పై వెళ్తున్న మరో ఇరువురికి తీవ్ర గాయాలు కావడంతో కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతి చెందిన అల్లా ప్రకాష్ గిద్దలూరులో నివాసము అంటూ టైల్స్ పనులు చేసుకునేందుకు కంభం వచ్చి పనులు పూర్తిచేసుకుని లేదు గిద్దలూరు వెళు తుండగా మార్గమధ్యంలో బేస్తవారిపేట ఫ్లైఓవర్‌పై ప్రమాదం జరిగింది. గాయపడ్డ ఇరువురు గిద్దలూరు మండలానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. కన్నడ స్థలానికి హెడ్ కానిస్టేబుల్ అల్లా బకాష్, కానిస్టేబుల్ రాజశేఖర్ సంఘటనా స్థలాన్ని సందర్శించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. స్థానిక ఎస్సై రవీంద్రారెడ్డి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టర్ నిమిత్తం పోలీసులు కంభం ప్రభుత్వ అధికారులు తరలించారు.

## ఆధ్యాత్మికంగా ప్రజలను సన్మార్గంలో నడిపించండి

### శాంతి భద్రతలు కాపాడేందుకు సహకరించండి: ఎస్సై



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ప్రజలలో ఆధ్యాత్మిక చైతన్యం పెంచుతూ వారిని సన్మార్గంలో నడిపించడంలో పాస్టర్లు కీలకపాత్ర పోషించాలని దోర్నాల ఎస్సై ఎస్ వెంకటరమణయ్య పేర్కొన్నారు. పెద్ద దోర్నాల మండల క్రిస్టియన్స్ పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ అధ్యక్షుడిగా డిపి యేసయ్య ఎన్నికయ్యారు. ఈ మేరకు నూతన కమిటీ అధ్యక్ష కార్యవర్గాన్ని ఘనముగా శనివారం స్థానిక క్రీస్తు సంఘం చర్చిలో ఘనముగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి దోర్నాల ఎస్ఐ ఎస్.వెంకట రమణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా మండల పాస్టర్లు ఎస్సై ఎస్.వెంకటరమణయ్యను పూలమాలలు దుశ్శాలువాలతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట రమణయ్య మాట్లాడుతూ పాస్టర్లు ఆధ్యాత్మిక బోధల ద్వారా ప్రేమ, సహనం, ఐక్యతను పెంపొందించాలని కోరారు. సమాజ శ్రేయస్సుకోసం పాస్టర్లు పోలీసులకు సంపూర్ణ సహకారం సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పాస్టర్ల సంఘంయూనియన్ నాయకులు బొప్పూరి ప్రభుదాసు, డి.యోహాను, దర్శనం పెద్దయేసయ్య, చాట్ల శ్యామ్, తంగిరాల యాకోబు, అబ్రహం నాయక్, యోబు, శాంతి వర్ధన్, సురేషు, చంద్ర, పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలను సహించేది లేదు

### మార్కాపురం జిల్లా ఇంచార్జి ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు



సూర్య ప్రతినిధి, మార్కాపురం, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ నేపథ్యంలో సాంప్రదాయ క్రీడలైన కబడ్డీ, ఖోఖోతో పాటు బ్యాడ్మింటన్, వాలీబాల్, ఫుట్‌బాల్, క్రికెట్ వంటి క్రీడలను నిర్వహించుకోవాలని, అలాగే పండగలను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. జిల్లాలోని పట్టణాలు, గ్రామాలు, శివార్లు తదితర ప్రాంతాల్లో కోడి పందాలు, జూదాలు మరియు గుండాట నిర్వహించడం నిషేధమని జిల్లా ఎస్పీ తెలిపారు. అలాగే, ఎవరైనా కోడి పందాలు ఆడినా లేదా వాటిని ప్రోత్సహించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో కోడి పందేలు, జూదాలను కట్టడి చేయడానికి పోలీసు అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోడి పందేలు, పేకాట స్థావరాలను ముందుగానే గుర్తించి డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టాలన్నారు. పోలీసు అధికారులు గ్రామ పెద్దలతో సమావేశాలు నిర్వహించి కోడి పందేలు మరియు ఇతర జూదాలు జరగకుండా చూడాలన్నారు. గతంలో కోడి పందేలు, జూదాల్లో పట్టుబడిన వ్యక్తులను బైండోవర్ చేయాలని సూచించారు. అలాగే, కోడి పందాలకు ఉపయోగించే కత్తులను తయారు చేసే వారు, వాటిని సరఫరా చేసే వారు, పందాలు నిర్వహించేందుకు స్థలాలు కేటాయించే వారిని గ్రామస్థాయిలో గుర్తించి, మంచి ప్రవర్తన కొరకు వారిని కూడా బైండోవర్ చేయాలని ఆదేశించారు. పండగ రోజులలో కోడి పందేలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి సంక్రాంతి పండగను జరుపుకోవాలని సూచించారు. చట్ట విరుద్ధమైన కోడి పందాలు, జూద క్రీడలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, సాంప్రదాయ సంక్రాంతి క్రీడా పోటీలు ప్రజల్లో సహృద్భావ వాతావరణాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా కోడి పందెం, జూదం, ఇతర అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112కు లేదా పోలీసు వాట్సాప్ నంబర్ 9121102266కు సమాచారాన్ని అందించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయన్నారు.

# పసుపు కుంకుమ స్నానాల ఘట్టం ప్రారంభం



పంగులూరు, మేజర్ న్యూస్: ప్రజలందరికీ అవసరమయ్యే పసుపు కుంకుమ స్నానపు ఘట్టాన్ని పంగులూరులో భారీగా నిర్మించడం అభినందనీయ మని మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య అన్నారు. పంగులూరు గ్రామస్తులు రోటరీ క్లబ్ సహకారంతో నిర్మించిన పసుపు, కుంకుమ స్నానాలు ఘట్టాన్ని శనివారం పంగులూరులో మాజీ శాసనసభ్యులు డాక్టర్ బాచిన చెంచు గరటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ గరటయ్య మాట్లాడుతూ, ఎక్కడా లేని విధంగా పంగులూరులో స్నానాల ఘట్టాన్ని నిర్మించడం అభినందనీయమని అన్నారు. పెద్దకర్మ రోజున స్నానాలు చేయడానికి వచ్చినప్పుడు కనీసం నీరు కూడా లేక, పక్క ఇళ్ల వాళ్ళని అడగాల్సిన పరిస్థితి అని, ఒక్కోసారి వర్షానికి తడవాల్సి వస్తుందని, ఎండకు ఇబ్బంది పడాల్సి వచ్చేదని, ఆ ఇబ్బందులు ఏం లేకుండా గ్రామస్తుల సహకారాన్ని తీసుకొని ఇంత పెద్ద భవనాన్ని నిర్మించడం చాలా గొప్ప విషయం అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు నాగబోయిన రంగారావు మాట్లాడుతూ, గ్రామస్తులంతా కలిసి ఈ భవనాన్ని నిర్మించుకోవడం చాలా మంచి విషయం అని, గ్రామస్తుల ఐక్యతను తెలియజేసేదిగా ఈ భవనం నిలుస్తుందని అన్నారు. గ్రామస్తులం దరికీ ఉపయోగపడే ఇలాంటి భవనం ఉండటం గ్రామానికి ఎంతో ఉపయోగమ న్నారు. భవిష్యత్తులో కూడా గ్రామస్తులు ఏ సమస్య వచ్చిన, ఏ పని చేయాలన్నా ఐక్యంగా ఉండి, పనిచేసుకోవాల్సిన అవసరం ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బాచిన చెంచు ప్రసాద్, డాక్టర్ బండారుపల్లి రమేష్ ,టిడిపి మండల అధ్యక్షుడు రావూరి రమేష్ బాబు, కరణం హనుమంతరావు, ముప్పునేని శ్రీనివాసరావు,షేక్ కలిషావలి,సిపిఎం మండల కార్యదర్శి తలపనేని రామారావు, బాచిన ఆంజనేయులు, కుర్ర వెంకట్రావు, బాచిన రామారావు, రావూరి శ్రీనివాసరావు, తలపనేని రాణి తదితరులు పాల్గొన్నారు.

# పద్మాపురంలో పొంగల్ క్రికెట్ టోర్నీ ప్రారంభం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పద్మాపురం గ్రామంలో ఈనెల 10వ తేదీ నుండి నియోజకవర్గం స్థాయిలో మెగా పొంగల్ 2026 హాలిడేకు క్రికెట్ పోటీలు జరుగుతాయని ఆ గ్రామస్తులు నేడు ఒక ప్రకటనలో తెలిపారు పద్మాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన మైదానంలో పోటీలు జరుగుతాయని క్రికెట్ ఆటగాళ్లు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 20116 టోపీ మెడల్ స్పాన్సర్స్ పద్మాపురం క్రికెట్ క్లబ్ అన్నారు. బహుమతి 15116 టోపీ మెడల్స్ స్పాన్సర్ దేవి రెడ్డి ప్రసాద్ రెడ్డి తమ్మినేనిపల్లి మూడో బహుమతి 10116 టోపీ మెడల్స్ స్పాన్సర్స్ శ్రీనివాస్ రెడ్డి కనిగిరి నియోజకవర్గం రైతు అధ్య క్షలు ఫైనల్ డే అన్నదానం స్పానర్ శ్రీనివాసరెడ్డి స్పెల్లింగ్ మైనింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ ఓం టీం వెంకటేశ్వర్లు రెడ్డి ఒకటి రెండవ మూడవ బహుమతులు టోపీలు స్పాన్సర్స్ బసిరెడ్డి నారాయణరెడ్డి బ్రదర్స్ రవీంద్ర నవీన్ వాటర్ స్పాన్సర్ పసిరెడ్డి మాలకొండయ్య ప్రతి మ్యాచ్ క్రికెట్ ప్రతి టీం తమదే తీసుకురావాలి మేనేజ్మెంట్ నుంచి కొనాలి ఒక గ్రామం నుంచి కనీసం 8 మంది పేర్లు తప్పనిసరి ఒక ప్లేయర్ ఆడాలి ఇతర టీమ్లకు ఆడేందుకు అనుమతి లేదు ప్లేయర్లు సమయాన హాజరు కావాలి ఆధార్ కార్డులు మ్యాచ్ ముందే సమర్పించాలి న్యూస్ బ్యాట్స్ ఆన్లైన్ స్కోరింగ్ సౌకర్యం అందుబాటులో ఉంటుంది త్వరగా రిజిస్ట్రేషన్ చేయాలని కోరుతున్నాము. సంప్రదించవలసిన నెంబర్లు అజయ్ 91829 15163 మనోజ్ నెంబర్ 703254637 శ్రీనాథ్ నెంబర్ 8142119601 జయ ప్రకాష్ ఫోన్ నెంబర్ 9347701912 టోర్నీకి సంబంధించిన సమాచారం సమన్వయ లేదుగా అవసరాలు కోసం పై నెంబర్లను సంప్రదించవచ్చు ఎంట్రీ ఫీజు 499 రూపాయలు నిర్ణయించినట్లు పద్మాపురం క్రికెట్ కమిటి తెలిపింది.

# భూములు కట్టబెట్టడం దారుణం: మిరియం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : శనివారం ఒంగోలులోని ఎంసీఏ భవనం నందు 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 99 పైసలకు పెద్దపెద్ద పారిశ్రామికవేత్తలకు భూములను కట్టబెట్టటం ఏమిటని ప్రశ్నించారు. ఇటీవల రాష్ట్ర మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ 99 పైసలకు భూములు ఇస్తే నష్టం ఏమిటని మాట్లాడటం దారుణమన్నారు. ఎన్నికల సందర్భంగా ఎక్కడా కూడా 99 పైసలు భూములు ఇస్తామని చెప్పలేదు కదా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలుపరచ కుండా పారిశ్రామికవేత్తలకు భారీ స్థాయిలో మేలు చేకూరే విధంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ రక్షణ చట్టం తెస్తానన్నారు. అలాగే 50 సంవత్సరాల వయసు కలిగిన బీసీలకు వృద్ధాప్య పెన్షన్ ఇస్తామని చెప్పారు వాటిని అమలు పరచకుండా కాలయాపన చేస్తూ పారిశ్రామికవేత్తల కు మేలు చేకూరే విధంగా వ్యవహరించటం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. భవిష్యత్తులో ఈవీఎం కాకుండా ఎన్నికలు జరిగితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గల్లంతైపోవడం ఖాయమని అన్నారు. సెంటు భూమిలేని నిరుపేదలకు 99పైసలకు భూములు ఇవ్వగలరని ప్రశ్నించారు. మరోపక్క తెలుగుదేశం పార్టీ ఆఫీసుల కొరకు కూడా 34 సంవత్సరాల లీజు పేరుతో 99 పైసలకి భూములు తీసుకోవటం ఏమిటని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజల భూములను ప్రభుత్వ భూములను పారిశ్రామికవేత్తలకు కట్టబెడుతూ పాలన సాగిస్తున్నారని శ్రీనివాసులు తీవ్ర ఆవేదన వ్యవక్త పరిచారు. ఈ సమావేశంలో గౌడ సంఘ నాయకులు తెల్లపాటి కృష్ణ, యాదవ జేఏసీ జిల్లా నాయకులు దూళ్ళ అప్పారావు యాదవ్, జిల్లా బీసీ నాయకులు మల్లవరపు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# కోర్టు కాంప్లెక్స్ సంక్రాంతి సంబరాలలో న్యాయమూర్తులు

బాపట్ల, మేజర్‌న్యూస్: కోర్టు కాంప్లెక్స్ లో సంక్రాంతి సంబరాలు కుల మతాలకతీతంగా హాజరై ముగ్గులు వేసిన మహిళా న్యాయవాదులు అలరించిన సంగీత విభావరి విజేతలకు బహుమతులు అందజేసిన న్యాయమూర్తులు. శనివారం బాపట్ల జిల్లా కోర్టు ప్రాంగణాలు సంక్రాంతి సంబరాలతో అలరించాయి. సాంప్రదాయ దుస్తులలో సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్నారు. ముత్యాలముగ్గులతో అలంకరించారు. తెల్లవారుజామున భోగిమంటలతో ప్రారంభమైన సంక్రాంతి వేడుకలు, హరిదాసుల సంకీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలతో కోర్టు ప్రాంగణం సరికొత్త సాంప్రదాయాలకు వేదికగా నిలిచింది. న్యాయవాదులతో సమానంగా న్యాయమూర్తులు ఆయా వేడుకల్లో పాల్గొని తమ ఆనందాన్ని పంచుకున్నారు. సాంప్రదాయ క్రీడల్లో పాల్గొంటూ.. సరికొత్త సంస్కృతి సాంప్రదాయాలకు వేదికగా కోర్టు కాంప్లెక్స్ ను మార్చారు. ప్రతిరోజు కక్షిదారులు, కేకలు, చట్టాలు, ఒకరిపై ఒకరు వేసుకునే ఎత్తులు, పై ఎత్తులు తో కోర్టు ప్రాంగణాల్లో చదరంగం ఆడే న్యాయవాదులు, రోజువారి ఒత్తిడికి దూరంగా, వాస్తవ జీవితంలోకి వచ్చి చదరంగం ఆడుతూ, ఉల్లాసంగా ఉత్సాహంగా గడుపుతున్నారు. బాపట్ల జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల సంక్రాంతి సంబరాలకు శ్రీకారం చుట్టారు.



సీనియర్లు, జూనియర్లు అనే బేధం లేకుండా ,కోర్టు ఉద్యోగులతో కలిసిపోయి, సాంప్రదాయ క్రీడల్లో పాల్గొంటూ మురిసిపోయారు. న్యాయమూర్తులు సైతం న్యాయవాదులకు ప్రోత్సాహన్ని అందిస్తూ, సంబరాలకు సహకారాన్ని అందిస్తున్నారు. తొలుత క్యారమ్స్, చెస్, ముగ్గుల పోటీలు, షార్ట్ పుట్, లాంగ్ జంప్, హై జంప్, స్లో సైక్లింగ్, టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పోనింగ్, కబడ్డీ పోటీలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. పురుష న్యాయవాదులతో సమానంగా పోటీపడి మహిళా న్యాయవాదులు క్రీడలలో పాల్గొని అనేక బహుమతులు సాధించారు. రెండు రోజులుగా జరుగుతున్న ఆటల పోటీలలో విజేతలకు పలువురి న్యాయమూర్తులు కే శ్యాంబాబు, వాణి, పవన్ కుమార్ ,ఎం కళ్యాణి లు బహుమతులు అందజేశారు. అనంతరం జరిగిన సంగీత విభావరి పలువును విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమాలను బాపట్ల జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అవినాష్, న్యాయవాదులు విన్నకోట సత్యప్రసాద్, బి స్టాన్లీ విమల్ కుమార్, కె రవి బాబు, బెంజ్, శ్యామల దేవి, కత్తి నాగలక్ష్మి, దుర్గ అంబిక, అనూష, నాగమోహిని, టి రాఘవేంద్రనాథ్, దుద్దుకూరి భాస్కరరావు, కే సురేంద్ర, రామిడి వెంకటేశ్వర్లు, నల్లమోతు సుబ్బారావు, పులిపాక రఘురాం, నంబూరి నరసింహారావు, ఎన్ వి ఎస్ వి చలపతిరావు, ఎస్ కే జెడ్ బాషా, రామకోటి, ఇమ్మడిశెట్టి సతీష్, ఎలవల నరేష్, బీమా లీలా కృష్ణ, వుట్ల రామారావు, బండి రామ్మూర్తి, దగ్గుమల్లి కిరణ్, సుబ్రహ్మణ్యం, ఉసిరికాయల శ్రీనివాసరావు, సాయి నాగేశ్వరరావు, యుమ్మడిశెట్టి బాలకృష్ణ, శంకరి, మాధురి, చంద్రిక, దివ్య, హేమంత్ తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

# జిల్లెళ్ళముడి సంయుక్త ఆధ్వర్యంలో ధర్మ పరిరక్షణ శిల్ప శాల సదస్సు

బాపట్ల మేజర్‌న్యూస్: శిల్ప శాల సదస్సును మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధిస్వరి తిరుపతి మాతాజీ శ్రీశ్రీశ్రీ రమ్యానంద భారతి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. శనివారం ఆమె మాట్లాడుతూ అవతార సమప్తి అయినాక తర్వాత జరిగే కార్యక్రమాలే అవుతారా స్థానాలు సాధియిలు మరచి ఎదిగిన అమ్మ బిడ్డలే అన్నారు అమ్మబిడ్డగానే వచ్చాను దేవుడే పిలిస్తే వస్తారు పిలవకుండా వచ్చేదే జిల్లెలమూడి అమ్మ అన్నదానం గురించి చెప్పారు మీలో ఉండేది చేయించేది నేనే నాన్న విద్యార్థుల ద్వారా జ్ఞాన జ్యోతులను వెలిగించింది అమ్మ భారత్ అనే సమాధానం చెప్పాలి అదే మొదటి మెట్టు పెద్దవారు చెప్పేది చెబుతారు కానీ మనం చేయాల్సింది చేయాలి అనుగ్రహ భాషణం అమృతం భాషణం ధర్మో రక్షితే రక్షితః అన్నారు. సభా ప్రారంభకులు శ్రీ విశ్వజరణి పరిషత్ ట్రస్ట్ పూర్వ అధ్యక్షులు ప్రముఖ ఆర్థిక శాస్త్ర నిపుణులు కె నరసింహమూర్తి సందేశిస్తూ ఎన్నో



నాగరికతలు నశించాయి కానీ మన సనాతన ధర్మం మిగిలింది మొగల్లు బ్రిటిష్ వారు జాతి అవునత్యాన్ని ధ్వంసం చేశారు చేసేందుకు ప్రయత్నించారు అలా ప్రయత్నించిన ప్రతిసారి అభివృద్ధి చెందడమే కాక అధ పాతాళానికి చేరలేదు. లోకమంతా బాగుండాలని కోరుకునే మనధర్మమే సైన్స్ సంభవామి యుగే యుగే అంటే ధర్మాన్ని నిలపడడానికి అమ్మవారు ఇక్కడికి వచ్చారు అమ్మ తత్వం మనకు సమాజానికి ప్రపంచానికి అవసరం. ధర్మాన్ని రక్షిస్తే అదే మనల్ని రక్షిస్తుంది అన్నారు. పులిదబ్బలతో తగిలితేనే శిలకు శిల్ప గా రూపం వస్తుందని అమ్మ చెప్పారు మానవత్వం మమకారం కలగలిపే హిందుత్వం. హిందూ ధర్మం వేదిక మతం హిందూ మతం అనేది మనుషులకు సంబంధించినది మతం దైవికమయినది. ప్రేమ కంటే ధర్మం గొప్పదని అమ్మ చెప్పింది. సభాధ్యక్షులు రిటైర్డ్ ఐఏఎస్ హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ చైర్మన్ దాసరి శ్రీనివాసరావు ప్రసంగిస్తూ నవంబర్లో ధర్మ పరిరక్షణ ట్రస్ట్ చైర్మన్ అయినా ఇక్కడినుండే సభను ప్రారంభిస్తున్నారని రమ్యానంద భారతి రావటం అదృష్టంగా భావిస్తూ పీఠాధిపతులు పీఠం మీద ఉంటారు. ఈ కార్యక్రమ ంలో ధర్మ పరిరక్షణ పరిషత్ శ్రీమతి బ్రహ్మండ హేమ విశ్వజనని పరిషత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ వల్లూరి ప్రేమ్ రాజు మాతృశ్రీ పంచ కళాశాల సిబ్బంది తిమ్మన శ్యాం సుందరం గోరంట్ల వెంకట ఓరియంట్ కళాశాల సిబ్బంది విద్యార్థులు మరియు ప్రభుత్వ సంస్కృతి కళాశాల వెంకటేశ్వర ఓరియంటల్ కాలేజీ తిరుపతి మొదలగు వారు పాల్గొన్నారు.

# డెకాయిటీ గ్యాంగ్‌ను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు

## ముఠా సభ్యుల వద్ద నుంచి రూ.6,72,700/- నగదు, ఒక కత్తి, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం

సూర్యప్రతినిధి, బాపట్ల





శనివారం సాయంత్రం బాపట్ల జిల్లాలోని బాపట్ల, చీరాల రైల్వే స్టేషన్ల వద్ద ఉత్కంఠ భరిత వాతావరణం నెలకొంది. ప్రజలంతా ఏమి జరిగిందో అనుకుంటున్న సమయంలో, అప్పుడే వచ్చిన కృష్ణ ఎక్స్‌ప్రెస్ రైలును బాపట్ల జిల్లా పోలీసు యంత్రాంగం ఆకస్మికంగా తనిఖీ చేసి మహారాష్ట్రలో డెకాయిటీ చేసి వస్తున్న గ్యాంగ్‌ను అత్యంత చాక చక్యంగా, నైపుణ్యంతో అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి.ఉమా మహేశ్వర్ మాట్లాడుతూ, మహారాష్ట్ర రాష్ట్ర హింగోలి నగరం జిల్లా పరిధిలోని మహారాష్ట్ర మధ్యవర్తి సహకారి కోఆపరేటివ్ బ్యాంకు మేనేజర్ వద్ద నుంచి ఎనిమిది లక్షల రూపాయలు డెకాయిటీ చేసి ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశిస్తున్నారనే సమాచారంతో, మహారాష్ట్ర పోలీస్ శాఖ సమాచారం అందించారు. వెంటనే బాపట్ల జిల్లా పోలీస్ యంత్రాంగంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. బాపట్ల, చీరాల రైల్వే స్టేషన్ల వద్ద డీఎస్పీ స్థాయి అధికారులతో నిఘా ఏర్పాటు చేసి బాపట్ల రైల్వే స్టేషన్ వద్ద కృష్ణ ఎక్స్‌ప్రెస్ రైలును ఏకకాలంలో ఆకస్మికంగా తనిఖీ చేసి రైలులో ప్రయాణిస్తున్న ఐదుగురు సభ్యులున్న డెకాయిటీ గ్యాంగ్‌ను ముఠాను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.6,72,700/- నగదు, ఒక కత్తి, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం ఈ ముఠా సభ్యులను, స్వాధీనం చేసుకున్న నగదు మరియు వస్తువులను మహారాష్ట్ర పోలీస్ శాఖకు అప్పగిస్తామని ఎస్పీ తెలిపారు. పండుగ




సెలవుల నేపథ్యంలో అత్యంత రద్దీగా ఉన్న రైలులో నుంచి కేవలం 3 నిమిషాల వ్యవధిలోనే నిందితులను పట్టుకుని నగదును స్వాధీనం చేసుకున్న బాపట్ల జిల్లా పోలీసుల చురుకుదనాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ప్రత్యేకంగా అభినందించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ ప్రత్యేక ఆపరేషన్‌లో తక్షణమే స్పందించి, చాకచక్యంగా వ్యవహరించిన సీసీఎస్ డీఎస్పీ జగదీష్ నాయక్, బాపట్ల పట్టణ ఇన్స్పెక్టర్ రాంబాబు, ఎస్ఐ విజయ్ కుమార్, పోలీస్ సిబ్బందిని, స్పెషల్ బ్రాంచ్ సిబ్బందిని మరియు వారి బృందాన్ని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ప్రత్యేకంగా అభినందించారు.

## సాంప్రదాయ క్రీడల వైపు మొగ్గు చూపాలి: సిఐ



దర్శి, మేజర్‌న్యూస్: రాబోయే తరాలకు మనం అందించే ఆస్తి సంస్కృతి సాంప్రదాయాలేనని భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని, సాంప్రదాయ క్రీడల వైపు యువత మొగ్గు చూపాలని దర్శి సిఐ వై.రామారావు కోరారు. జుధాల నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని, కోడి పందెం, జూదం ఇతర అసాంఘిక కార్యక్రమాలపై సమాచారం ఉంటే వెంటనే డయల్ 112కు లేదా పోలీసు వాట్సాప్ నంబర్ 9121102266కు తెలియజేయాలని సిఐ కోరారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో సాంప్రదాయ క్రీడలైన కబడ్డీ, ఖో-ఖోతో పాటు బ్యాడ్మింటన్, వాలీబాల్, ఫుట్‌బాల్, క్రికెట్ వంటి క్రీడలను నిర్వహించుకోవాలని, అలాగే పండగలను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సిఐ సూచించారు. దర్శి సర్కిల్ పరిధిలోని గ్రామాలు, శివార్లు తదితర ప్రాంతాల్లో కోడి పందాలు, జూదాలు, గుండాట నిర్వహించడం నిషేధమని ఆయన తెలిపారు. అలాగే, ఎవరైనా కోడి పందాలు ఆడినా లేదా వాటిని ప్రోత్సహించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## వీధిలైట్ల సమస్య పరిష్కారం చేపట్టిన కార్యదర్శి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే బిట్టగుంట గ్రామంలో వీధిలైటు వెలగడం లేదని గ్రామస్తులు జిల్లా పంచాయతీరాజ్ అధికారులకు ఫిర్యాదు చేసిన పాఠకులకు తెలిసిందే. అయితే డిపిఓ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి ఎక్కడైతే వీధిలైట్లు వెలగకుండా ఉన్నాయో అక్కడికి వెళ్లి ఆ సమస్యను పరిష్కార మార్గంకు శనివారం చేపట్టినట్టు ఆయన తెలిపారు ప్రస్తుతం వీధి రేట్లు అన్ని చోట్ల వెలుగుతున్నాయని ఎవరికైనా ఎక్కడైనా ఏవీధులైన వెలగని పక్షాన సమాచారం అందించాలని వెంటనే ఆ సమస్యను పరిష్కారం చేస్తానని ఆయన తెలిపారు.



## మన రాష్ట్రం మన దేశం మన ప్రపంచం బ్యానర్ ఆవిష్కరణ: సీనియర్ సర్జన్ డాక్టర్ కట్టా

బాపట్ల, మేజర్‌న్యూస్: వెదుళ్ళపల్లి పరిసర గ్రామాల సమాఖ్య,ఊరురా జనవిజ్ఞానం కమిటీఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామీణ చైతన్యకార్యక్రమాలు ప్రశంసనీయం అని డాక్టర్ కట్టా సుగణ్యారావు అన్నారు. శనివారం వెదుళ్ళపల్లి పరిసర గ్రామాల సమాఖ్య,ఊరూరా జన విజ్ఞానం ఆధ్వర్యంలో వెదుళ్ళపల్లి సెంటర్లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కట్టా సుగణ్యారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వెదుళ్ళపల్లి పరిసర గ్రామాలలో ఎంతోమంది పేదలకు ఆపరేషన్లు చేయటం, వైద్యాన్ని అందించానన్నారు. ఈ ప్రాంత వాసులు అందరూ నాకు సుపరిచితులే, వెదుళ్ళపల్లి పరిసర గ్రామాల గ్రామాల సమాఖ్య అభివృద్ధి చేయాలన్నారు.గ్రామీణ సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడుకోవాలని గ్రామ ప్రజలందరూ ఐక్యంగా ఉండి గ్రామాభివృద్ధికి కృషి చేయాలనిడాక్టర్ కట్టాసుగణ్యారావు కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వెదుళ్ళపల్లి పరిసరాల గ్రామాల సమాఖ్య కన్వీనర్,ఊరురా జనవిజ్ఞానం రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ 2025లో మన రాష్ట్రం మన దేశం మన ప్రపంచం లో జరిగిన 25 విభిన్న పరిణామాలను వివరించారు.అభ్యుదయ దృక్పథంతో విశ్లేషించారు. 2026 నూతన సంవత్సరం సంక్రాంతి 76వ రిపబ్లిక్ దినోత్సవాలు. సందర్భంగా బాపట్ల జిల్లా, వెదుళ్ళపల్లి సెంటర్లో సమకాలీన అంశాలపై గ్రామీణ ప్రజల్లో సామాజిక సాంస్కృతిక చైతన్యం పెంపొందించేందుకు వెదుళ్ళపల్లి పరిసర10 గ్రామాల సమాఖ్య ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.గ్రామీణ ప్రజల్లో ఊరురా జనవిజ్ఞానం పెంచేందుకు కృషి చేయాలని కోట వెంకటేశ్వర రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మనరాష్ట్రం, మనదేశం, మనప్రపంచం బ్యానర్ నుప్రముఖ సీనియర్ వైద్యులుకట్టా సుగణ్యారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు జివి బ్రహ్మం, చీరాల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు గాదె హరిహరరావు,చీరాల ఘంటసాల విగ్రహ కమిటీ పాలెపు కనకమోహనరావు, సాంస్కృతిక కార్యదర్శి కె.వి నారాయణ, గాయకులు రాజ్యలక్ష్మి, ఉషారాణి, చింతా కిరణ్, రమేష్, అక్కల వెంకటేశ్వర్లు, డివి రమణయ్య, దేవళ్ల వెంకయ్య, నూరు భాషా శ్రీను, నాళం సూర్యనారాయణ గుప్తా,ఎస్.కె సుభాని తదితరులు పాల్గొన్నారు.